జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 221 హైదరాబాద్, అక్టోబరు 22 ఆదివారం 2023 8 పేజీలు వెల : 5.00

# పత్తి రైతు కన్నీటి గాథ..

## ప్రతికూల వాతావరణంతో పడిపోయిన దిగుబడులు



హైదరాబాద్, : పండుగ పూట పత్తి రైతుల కన్నీటి గాథ ప్రతి ఒక్కరినీ కలవరపెడుతోంది. ప్రతికూల వాతావరణంతో అమాంతం పడిపోయిన దిగుబడులు తీవ్రమైన నష్టాన్ని, ఊహించని కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. అదే స్థాయిలో కలిసిరాని కనీస మద్దతు ధరలు అన్నదాతలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. అసలే ఎన్నికల సమయం కావడంతో ఇటు రాష్ట్రస్థాయి, అటు జిల్లా స్థాయి అధికార యంత్రాంగ మంతా ఈసీ మార్గదర్శకాల మేరకు పనిచేయాల్సి వస్తోంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం శాపంగా మారుతోంది. అదును చూసి దెబ్బ కొట్టేందుకు కాచుకు చూర్చున్న ప్రయివేటు మిల్లర్లతో రైతులకు మరోకోణంలో ముప్పు పొంచి ఉంది. ప్రతియేటా పెరుగుతూ వస్తున్న మధ్యవర్తుల ప్రవేయం ఎన్నికల నేపథ్యంలో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చుట్టుముట్టిన సమస్యలతో అన్నదాత సతమతమవుతున్నా.. వట్టించుకునేందుకు ఆపద్ధర్మంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం, అవకాశం లేకుండా పోతోంది. పత్తి కొనుగోళ్ళ అంశం కేంద్ర ప్రభుత్వంతో ముడిపెట్టుకుని ఉండడంతో నష్టాల్లో అగాదం పెరుగుతోంది.

# ఓట్ల పండగలో నోట్ల జాతర..!

## అప్పుడు రూ.137 కోట్లు.. ఇప్పుడు 10రోజుల్లోనే రూ.243 కోట్లు సీజ్



హైదరాబాద్: తెలంగాణలో ఓట్ల పండగలో నోట్ల జాతర జరుగుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా రికార్డ్ స్థాయిలో డబ్బు, మద్యం పట్టుబడుతోంది. 2018ఎన్నికల సమయంలో డబ్బైతేనేం, మద్యం అయితేనేం 137 కోట్ల రూపాయల మేర పట్టుబడింది. కానీ ఈసారి మొదటి పదిరోజుల్లోనే ఏకంగా 243కోట్ల రూపాయల సొమ్ము సీజ్ చేశారు ఇందులో 87కోట్ల 92లక్షల నగదు.. 120కోట్ల 40లక్షల విలువచేసే బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. ఆ సొమ్ముల్లో 182 కిలోల బంగారం, 693కిలోల వెండి, 154 వజ్రాలు ఉన్నట్టు అధికారులు స్పష్టం చేశారు. ఇక 10కోట్ల 21లక్షలు విలువ చేసే 65వేల లీటర్ల మద్యాన్ని కూడా సీజ్ చేసారు అధికారులు. ఇవి కాకుండా 17కోట్ల 48లక్షల విలువ చేసే ఇతరత్రా వస్తువులు పట్టుకున్నారు. ఇందులో బియ్యం, చీరెలు, ల్యాప్ టాప్స్, క్రీడా సామాగ్రి, వాహనాలు ఉన్నాయి. ఇదే 2018జనరల్ ఎన్నికల సమయంలో చూసుకున్నట్టయి తే 97 కోట్ల నగదు, 3.2 కోట్లు విలువచేసే బంగారం, వెండి వస్తువులు, 2.3కోట్ల మద్యం, 42 లక్షల విలువచేసే మత్తుపదార్థాలు, 34 కోట్లు విలువచేసే ఇతరత్రా వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు రికార్డులు చెప్తున్నాయి. ఈ ఎలక్షన్‌ను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. నోటిఫికేషన్‌కి ముందే డీజీపీ, సీఎస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించిన కేంద్ర ఎన్నికల కమిటీ.. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ ఎన్నిక ల్లో డబ్బు, మద్యం ప్రవాహం జరగకుండా అడ్డుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సరిహద్దులో 169 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మరో 89 చెక్‌పోస్టులను రాష్ట్రంలోని పలుచోట్ల ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు అధికారులు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్లీన్ స్వీప్..

### 12 సీట్లు గెలవబోతున్నాం : మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 గెలువబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు.మన ఇంట్లో పుట్టిన కూతరికి పెళ్లి చేయాలంటే ఎంతో ఆలోచిస్తాం.. ఇచ్చే వ్యక్తి మంచొడా..? కాదా..? అని ఆలోచిస్తాం అని కేటీఆర్ తెలిపారు. ఒకటికి పదిసార్లు చెడు వ్యసనాలు ఏమైనా ఉన్నాయా? అని ఆలోచిస్తాం. మనింటి అమ్మాయిని వేరే ఇంటికి ఇవ్వాలంటేనే పది సార్లు ఆలోచించే మనం.. ఇంత కష్టపడి సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని ఎవరి చేతుల పెట్టాలనేటప్పుడు ఆలోచించుకోవాల్నా..? వద్దా..? అని కేటీఆర్ అడిగారు. 46 రోజుల పాటు కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు శిక్ష అనుభవించిన చెరుకు సుధాకర్ సహా, జిట్టా బాలకృష్ణ, ఏపురు సోమన్న, హర్ దీప్ రెడ్డి లాంటి వాళ్ళు పార్టీలో చేరడం గొప్ప విషయం అని కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో గులాబీ జెండా ఎగురతదనే సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్నవారి వద్ద కూడా చర్చ పెట్టండి. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో వివరించండి. అడ్వాన్స్‌గా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి విజయం నల్లగొండ జిల్లాలో రావాలని కోరుకుంటున్నాను అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణకు కమలం దండు..

## టార్గెట్ 90 దిశగా రోడ్ మ్యాప్



హైదరాబాద్, : బీజేపీ అభ్యర్థుల మొదటి లిస్టు రెడీ అవడంతో ఇక ప్రచారంలో బీజేపీ మరింత స్పీడ్ పెంచాలని భావిస్తోంది. ఈక్రమంలోనే తెలంగాణలో కమలం దండును దింపాలని అధిష్టానం భావిస్తోంది. అభ్యర్థుల లిస్టును విడుదల చేసిన ఒకట్రెండు రోజుల తర్వాత ఢిల్లి నుంచి బీజేపీ అగ్రనేతలైన మోడీ, అమిత్‌షా, జేపీ నడ్డాతోపాటు బీజేపీ పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో తెలంగాణకు రానున్నారు. ప్రతీ నేత ఒకటి నుంచి మూడేసి నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. వీరితో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ సభలను నిర్వహించేందుకు ఈమేరకు బీజేపీ ప్లాన్ చేయబోతోంది. ఈ ఎన్నికలను త్రిముఖ పోరుగా మార్చితే గెలువు అవకాశాలు మెరుగుపడతాయని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే ప్రచారంలో స్పీడ్ పెంచేందుకు కమలం దండును దించబోతోంది. రోడ్ షోలు, సభలు, సమావేశాలతో రాష్ట్రంలో ఎన్నికల హీట్‌ను మరింత పెంచి ఓటర్లను తమ వైపు తిప్పుకొని దాన్ని గెలుపు అవకాశంగా మలుచుకోవాలని బీజేపీ చూస్తోంది. పార్టీ నేతలు, కార్యకర్తల్లో జోష్ నింపేలా ప్రచార పర్వాన్ని మరోస్థాయికి తీసుకుపోవాలని బీజేపీ భారీ స్కెచ్ వేస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత వరుసగా నియోజకవర్గాల సభల్లో పాల్గొంటున్నారు. రోజుకు ఒకట్రెండు బహిరంగ సభలను నిర్వహిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేటీఆర్, హరీష్ రావు కూడా ఆయా నియోజకవర్గాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బస్సు యాత్రలో ఇప్పటికే పాల్గొన్నారు. అలాగే బీజేపీ కూడా ఇప్పటికే తమ నేతలను ప్రచారంలో దింపింది.ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా పలువురు కేంద్రమంత్రులు ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో పర్యటించి వెళ్లారు. శుక్రవారం దుబ్బాకలో జరిగిన నారీశక్తి వందన కార్యక్రమం, హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బతుకమ్మ వేడుకల్లో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ పాల్గొన్నారు. అలాగే ఈనెల 27న రాష్ట్రానికి అమిత్ షా, 28న అస్సాం హిమంత బిశ్వశర్మ రాష్ట్రంలో పర్యటించేలా బీజేపీ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఇప్పటికే కేంద్ర మంత్రులు, అగ్రనేతలు రాష్ట్రానికి వచ్చి వెళ్లారు. మరోవైపు ఈ నెల 31న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. దీనికితోడూ అసెంబ్లీ%ు% ఎన్నికల ప్రచారం ముగిసేలోగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా బీజేపీ రోడ్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిసింది. వీలైతే అగ్రనేతలతో ఉత్తర తెలంగాణ జిల్లాలో లేదా హైదరాబాద్‌లో రోడ్ షో లేదా బస్సు యాత్రలను నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. 119 నియోజకవర్గాల్లో 90 అసెంబ్లీ సీట్లను తమ టార్గెట్‌గా ఫిక్స్ చేసుకొని ఎన్నికల బరిలో గెలవాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది.

# ధ్వని వేగంతో దూసుకెళ్లిన టీవీ-డీ1: ఇస్రో ఛైర్మెన్



శ్రీహరికోట: గగన్‌యాన్ మిషన్ లో భాగంగా నిర్వహించిన టీవీ–డీ1 ఫ్లయిట్ టెస్ట్ ప్రయోగం సక్సెస్ అయిన విషయం తెలిసిందే. అయితే ఆ టీవీ–డీ1 మిషన్ రాకెట్ దాదాపు ధ్వని వేగం కన్నా అధిక వేగంతో దూసుకెళ్లినట్లు ఇస్రో ఛైర్మెన్ సోమనాథ్ తెలిపారు. టీవీ–డీ1 పరీక్ష సక్సెస్ కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను పరీక్షించడంలో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టామన్నారు. టీవీ–డీ1 వెహికల్ మ్యాక్ వేగంతో అంటే ధ్వని వేగంతో దూసుకెళ్లినట్లు వెల్లడించారు. నింగిలోకి వెళ్లిన తర్వాత.. అన్ని ప్రక్రియలు సవ్యంగా సాగినట్లు ఆయన తెలిపారు. మూడు పారాచూట్ల సాయంతో క్రూ ఎస్కేప్ మాడ్యూల్ బంగాళాఖాతంలో దిగినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా మరిన్ని వివరాలను వెల్లడించనున్నట్లు సోమనాథ్ తెలిపారు.టీవీ–డీ1 పరీక్ష వాయిదా వేయడానికి గల కారణాన్ని ఆయన వెల్లడించారు. 8 గంటలకు వెదర్ సరిగా లేని కారణంగా పరీక్షను 8.45 నిమిషాలకు వాయిదా వేసినట్లు చెప్పారు. అయితే 8.45 నిమిషాల సమయంలో ఇంజిన్ ఇగ్నిషన్ లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. కానీ ఇస్రో శాస్త్రవేత్తలు వెంటనే ఆ లోపాన్ని గుర్తించారు. ఆటోమెటిక్ లాంచ్ సీక్వెన్స్ కంప్యూటర్ సంకేతాల ద్వారా పరీక్షను వాయిదా వేశారు. థ్రస్టింగ్ లోపం వల్ల ప్రయోగాన్ని నిలిపాల్సి వచ్చింది. చాలా వేగంగా రాకెట్‌లో మళ్లీ వాయువులను నింపామని, మిషన్ కంప్యూటర్ సంకేతం ఇచ్చిన తర్వాత రాకెట్‌ను రిలీజ్ చేసినట్లు వెల్లడించారు. రెండు గంటలు ఆలస్యంగా ప్రయోగం జరిగినా.. ఆ ఫలితాలు ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆనందాన్ని నింపింది.

## వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మానిఫెస్టో..

## 6 గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలు..!



హైదరాబాద్: ఇప్పటికే ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తమదే విజయం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. వచ్చే ఎన్నికల్లో తమ అధికారం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల ప్రకటనతో తమదే అధికారం అని భావిస్తున్న కాంగ్రెస్.. ఈ హామీలు సరిపోవని మరికొన్ని హామీలు ఇచ్చేందుకు మేనిఫెస్టో రూపంలో సిద్ధమవుతోంది.తెలంగాణ ఎన్నికల వేళ ఓటర్లపై రాజకీయ పార్టీలు వరాలు (మిగతా 2లో..)

## ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు!



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నిక ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని మోదీ రాజకీయ ర్యాలీలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఎన్నికలకు సంబంధించి పోస్టర్ బాయ్‌గా ప్రధాని నరేంద్ర మోదీని బీజేపీ నిలబెట్టింది. ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో మొత్తం 34 నుండి 35 ర్యాలీలు నిర్వహించనున్నారు. వీటిలో మధ్యప్రదేశ్‌లో మొత్తం 11 ర్యాలీలు, రాజస్థాన్‌లో 10 ర్యాలీలు, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌ల్లో 6 ర్యాలీల చొప్పున, మిజోరంలో ఒక ర్యాలీలో మోదీ పాల్గొంటారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అక్టోబర్ 21న మధ్యప్రదేశ్‌లో ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వరుసగా అయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. అయితే పీఎంవో కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా సింధియా స్కూల్ 125వ వ్యవస్థాపక దినోత్సవాన్ని (మిగతా 6లో..)

# దౌత్యవేత్తల తొలగింపు..

## కెనడాకు మద్దతు నిలిచిన అమెరికా, బ్రిటన్



ఢిల్లీ: సిక్కు వేర్పాటువాది, ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్యతో భారత్– కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదిరిన వేళ.. అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్ దేశాలు కెనడాకు మద్దతుగా నిలిచాయి. భారత్‌లోని 41 మంది కెనడా దౌత్యవేత్తలకు, వారి కుటుంబాలకు ఉండే అంతర్జాతీయ దౌత్యపరమైన రక్షణలను ఉపసంహరిస్తామని భారత్ అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో ఆ దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకుంటున్నట్టు కెనడా శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై అమెరికా, బ్రిటన్ దేశాలు స్పందించాయి. ఈ విషయంలో కెనడాకు మద్దతుగా నిలిచాయి. ఈ మేరకు దౌత్యవేత్తల సంఖ్య తగ్గించాలంటూ కెనడాను ఒత్తిడి చేయొద్దని భారత ప్రభుత్వాన్ని కోరాయి. 'దౌత్యసిబ్బంది సంఖ్య తగ్గించుకోవాలన్న భారత్ డిమాండ్ మేరకు కెనడా దౌత్యవేత్తల తరలింపు మాకు ఆందోళన కలిగిస్తోంది' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మ్యాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. 'క్షేత్రస్థాయిలో విభేదాలను పరిష్కరించేందుకు దౌత్యవేత్తలు అవసరం. దౌత్య సిబ్బందిని తగ్గించాలని పట్టుబడవద్దని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అలాగే నిజ్జర్ హత్య విషయంలో కెనడా దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దౌత్య సంబంధాలపై 1961 వియన్నా ఒప్పందం (మిగతా 2లో..)

## ఉప్పల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ డివిజన్లోని చర్చి కాలనీ, టీవీ కాలనీ, శ్రీ రమణపురం కాలనీలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మేటి నరేష్, చిన్నారావు, రత్నారెడ్డి, రాజు, మధు ,జ్యోతి, లక్ష్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి ,జిబి సాయి, పుష్ప రాజ్, నరేష్ ,పృథ్వి, ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ: ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులో భాగంగా దసరా సెలవుల్లో 10 రోజుల పాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమం ద్వారా వృత్తి విద్యా శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రెగ్యులర్ కోర్సులతోపాటు వృత్తి విద్యా పోస్టులను అందిస్తున్నట్లు తెలిపారు, వృత్తి విద్యా శిక్షణలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో (సిహెచ్సి) హెల్త్ కేర్ వృత్తి విద్య శిక్షకులు రాజ సులోచన ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులు వారం రోజులుగా వివిధ వైద్య మెలకువలపై శిక్షణ పొందుతున్నారన్నారు. అదేవిధంగా అనిమేషన్ వృత్తి విద్యా కోర్సు శిక్షకులు రాజు ఆధ్వర్యంలో స్థానిక ఫోటో స్టూడియోలో 8 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. అనంతరం యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్, ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులు గుత్తి విద్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి నర్సింగ్ సూపరెండెంట్ వందన, మెడికల్ సూపరెండెంట్ చెన్నకేశవ రావు, ఆస్పత్రి సిబ్బంది, శిక్షకులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 21 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక అని జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల స్వీప్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని మహిళా సాధికారిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన సతీమణి రేవతి కూతురు ముక్త తో కలిసి హాజరయ్యారు. బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతిక అని అన్నారు. మహిళల సాధికారిత సాధ్యం కావాలంటే ఇంకా అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటికే ఎన్నో రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని రానున్న నవంబర్ 30న ప్రతి మహిళ తన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పూలను పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణకు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సావిత్రి డిటిడిఓ రమాదేవి వివిధ శాఖల అధికారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మానిఫెస్టో.. 6 గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలు..!

(మొదటి పేజీ తరువాయి)

జల్లులు కురిపిస్తామని హామీ ఇస్తున్నాయి. తమ పార్టీకి అధికారం అప్పగిస్తే.. ఏం చేయాలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ నీ ఏర్పాటు చేసుకుని మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆ కమిటీ అధ్యక్షుడిగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ కమిటీ కి మానిఫెస్టో రూపకల్పన పై పూర్తి స్థాయి అధికారాలు ఇచ్చింది. ఇప్పటికే మేనిఫెస్టో రూపకల్పన కోసం అనేక జిల్లాల పర్యటనతో పాటు హైదరాబాద్లో అనేక సంఘాల నుంచి వినతులు తీసుకున్నది మేనిఫెస్టో కమిటీ..అయితే అనేక చర్చిల తర్వాత ఇప్పుడు అమలవుతున్న పథకాలను మరింత మెరుగుపరుస్తూ.. మరికొన్ని విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పనుల శంకుస్థాపనకు సంబంధించిన డిటెయిల్ రిపోర్ట్ మేనిఫెస్టోలో ఉంటుందని మేనిఫెస్టో కమిటీ చెబుతోంది. వచ్చే వారం అధికారికంగా మానిఫెస్టో విడుదల చేస్తామని మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు తెలిపారు.

## వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకంతో

## వడ్డెర్ల జీవితాలలో వెలుగు తెస్తాం : కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా వస్తున్న కానున్న నూతన వడ్డెర సోదరులకు పెద్ద పీత వేస్తామని,వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకంతో వడ్డెర్ల జీవితాలలో వెలుగు తెస్తామని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నూతన పార్టీ మేనిఫెస్టోలో వడ్డెర్ల లో ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి “”వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకం”” ప్రారంభిస్తామని అన్నారు.ఈ పథకం గురించి కుల్లాయప్ప అనంతపూర్ సూచించారని అన్నారు. వడ్డెర ల సంక్షేమం కోసం త్వరలో రాబోతున్న నూతన రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో చేయనున్న పలు పనుల గురించి విశ్లేశించారు.

**1. సొసైటీలకు క్వారీల కేటాయింపు 2.మట్టి పని రాయి పని కట్టెడు పనులు కాంట్రాక్ట్స్ వీరికే కేటాయించే కేటాయించడం3. ట్రాక్టర్ లేక లారీలు ,క్వారీ నడపటానికి కావలసిన సామాగ్రి ,మట్టి వని ,రాయి వని ,కట్టెడు వనులు ,కాంట్రాక్ట్స్ వీరికే కేటాయించే కేటాయించడం4.కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా Rs 1000/-నుంచి 10 లక్షల రూపాయలు వరకు పావల వడ్డీతో రుణ సదుపాయం5. ఉచిత నిర్బంధ విద్య6.ఉచిత ఆరోగ్య సదుపాయాలు7.పక్క గృహం8. ఉద్యోగ కల్పన అన్ అన్ ఎంప్లాయ్మెంట్ హతావో9.అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదినమీద రిజర్వేషన్స్ 10. పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ గురించి ఉచిత న్యాయ సేవలు.** బహుజనులు అందరు పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న త్వరలో రాబోతున్న నూతన రాజకీయ పార్టీ కి అండగా నిలవాలన్నారు.



**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ దాసరి కేశవులు, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మరియు ఇతర సభ్యులు.**

## దౌత్యవేత్తల తొలగింపు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం భారత్ తన బాధ్యతలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నాం’ అని ఆయన పేర్కొన్నారు. ‘కెనడా దౌత్యవేత్తలు దేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలంటూ భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మేం ఏకీభవించడం లేదు. కెనడా దౌత్యవేత్తల ఏకపక్ష తొలగింపు వియన్నా ఒప్పంద సూత్రాలకు అనుగుణం కాదు’ అని బ్రిటన్ వెల్లడించింది. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ ఇటీవలే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలోనే తమ దేశంలోని 41మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని భారత్ ఆదేశించింది. ఈ మేరకు కెనడాకు భారత్ డెడ్లైన్ పెట్టింది. దీంతో కేంద్రం విధించిన డెడ్లైన్ ముగియడంతో భారత్లోని తమ దౌత్యవేత్తలను తరలించినట్లు కెనడా శుక్రవారం వెల్లడించింది.

# పత్తి రైతు కన్నీటి గాథ..

(మొదటి పేజీ తరువాయి)

సిరుల పంట చేతికొచ్చి.. లాభాలు మూటగట్టుకొస్తుందని సంబురపడ్డ పత్తి రైతుకు దు:ఖమే మిగులుతోంది. పెట్టుబడులైనా దక్కకపోతాయా అని ఎదురుచూసినా.. దూది పూలు మాత్రం సాగుదారుకు పుట్టెడు కష్టాన్నే మిగులిస్తున్నాయి. పండించిన పంటకు మార్కెట్లో ఏ మేరకు మద్దతు లభిస్తుందోనని అన్నదాత కలవరపాటుకు గురవుతున్నారు.గతేడాది పత్తి పంట లాభాలు నిరాశాజనకంగానే మిగిలాయి. ఈసారి పత్తి పంట ఇప్పుడిప్పుడే ఇంటికి చేరుతోంది. కొనుగోళ్ళకు సమయం ముంచుకొస్తున్నా.. అధికార యంత్రాంగం మాత్రం ఆస్థాయిలో స్పందించడం లేదు. అసలే ఎన్నికల సమయంలో నిమగ్నమైన ఉన్నతాధికారులను, జిల్లా స్థాయి అధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం గగనంగా మారుతోంది. కొనుగోళ్లకు ఇప్పటికే సమయం మించిపోవడంతో ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించారు. పత్తి కొనుగోళ్ళకు పేరుగాంచిన ఖమ్మం, ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో సౌకర్యాలను స్థానిక కలెక్టర్లు పరిశీలించారు.శనివారం రైతులు, వ్యాపారులు, అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొనుగోళ్లలో అనుసరించాల్సిన ప్రక్రియపై చర్చించారు. కానీ మద్దతు ధరల విషయంలో తామేమీ చేయలేమంటూ చేతులెత్తేశారు. అధిక వర్షాలతో సాగు తొలినాళ్లలోనే నష్టపోయిన రైతులు, ఇప్పుడు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించడంపైనే ఆశలు పెట్టుకున్నారు. మరోపక్క పత్తి వ్యాపారులు, లారీ ఓనర్స్ మధ్య నెలకొన్న వివాదాన్ని సైతం ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఏర్పడింది. అసలే దిగుబడులు సగానికి సగం పడిపోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతును.. గణనీయంగా పడిపోయిన పత్తి ధరలు మరింత కుదేలు చేస్తున్నాయి.ఇంటిల్లిపాదీ రెక్కలు ముక్కలు చేసుకుని పత్తి సాగు చేసినా.. కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో పండుగ పూట అన్నదాత కళ్లల్లో కన్నీటిసుడులే కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో 1,79,287 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,99,720 ఎకరాల్లో పత్తి పంట సాగైంది. అయితే ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులకు ఈ వానాకాలం సీజన్ కలిసి రాలేదనే చెప్పాలి. సీజన్ ఆరంభం నుంచీ అన్నదాతకు కాలం పరీక్ష పెడుతూనే ఉంది. తొలకరి పులకరింతతో జూన్ నెలలోనే రైతులు పత్తి విత్తనాలు నాటారు.

## ప్రజాస్వామిక దండయాత్ర చేయాల్సిందే ...జెండా ఎగరాల్సిందే



ప్రజాపాలన, ప్రతినిధి సంగారెడ్డి: చట్టం పరిధిలో ఆవేశానికి లోను కాకుండా ఎవరిపట్ల విమర్శలు సంధించకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి తాము అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేళ్లను వివరిస్తూ ముందుకు సాగాలని ప్రజాస్వామిక దండయాత్ర చేసి సంగారెడ్డి నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేసేలా సైనికుల్లా పనిచేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కొండాపూర్ మండలం మల్కాపూర్ పరిధిలోని వెంకటేశ్వర గార్డెన్ లో సంగారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల ప్రచారం తదితర విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను, మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలు తానే జగ్గారెడ్డి అన్న భావనతో ముందుకెళ్లి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈనెల 26 తర్వాత ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ పర్యటన ఉండవచ్చని కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలన్నారు. జగ్గారెడ్డి రెగ్యులర్ గా అందుబాటులో ఉండనప్పటికి నా సైన్యం ఎప్పుడు మీతోనే ఉంటుంది అని తెలిపారు. నేను ఏ పని తలపెట్టిన రాజకీయం కోసం స్వలాభం కోసం చేయనని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అరగంటలో సహాయం అందేలా ఏర్పాట్లు చేశానని ఆవిషయం అందరికి విదితమేనని చెప్పారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను ఆరోగ్యశ్రీ బిల్స్ రూ 10 లక్షలు అయితే ఎనిమిది లక్షలు ఇప్పించినా పబ్లిసిటీ చేసుకోలేదన్నారు. కొందరు నేతలు రూ 10 వేలు ఇప్పించి పది ఫోటోలు దిగి పబ్లిసిటీ చేసుకుంటున్నారని ఎద్దేవాచేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఓట్లు వేయాలని అభ్యర్థించి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, కృపకుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా వేసి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు నిర్మల, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కృష్ణ, నాయకులు ఆంజనేయులు, సంతోష్ , నియోజకవర్గ బ్లాక్ ప్రెసిడెంట్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిపి, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ యెస్ యూ ఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సి, ఎస్టీ, బీసీ నేతలతో పాటు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి




రంగారెడ్డి జిల్లా, 21(ప్రజాపాలన):ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై శనివారం రాష్ట్ర డీ.జీ.పీ అంజనీ కుమార్ యాదవ్ తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు సీ.ఈ.ఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, వెంటదివెంట ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పంపించాలని సూచించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలని, ప్రతిరోజు ఎంసిఎంసికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సి.విజిల్ ఫిర్యాదులను వెంటదివెంట పరిశీలిస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. సి.విజిల్ యాప్ గురించి ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా, నగదు జప్తు చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రజలు, వ్యాపార వర్గాలు వంటి వారు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని హితవు పలికారు. రూ. పది లక్షలకు పైగా నగదు పట్టుబడిన సందర్భాలలో ఆదాయ పన్ను శాఖ అధికారులకు స్వాధీనపర్చాలని సూచించారు. నగదు, బంగారం, ఇతర వస్తువులను జప్తు చేసినప్పుడు పూర్తి పారదర్శకతను పాటించాలని, పట్టుబడిన వాటి వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు వెల్లడించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలను సరి చూసుకోవాలని, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలోనూ తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. ఇదివరకు సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా పరిగణిస్తూ క్షేత్రస్థాయిలో ప్రస్తుతం తాజాగా నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీ.ఈ.ఓ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ భారతి హొలీకేరీ, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు తది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: రావుల శ్రీధర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు.రామంతాపూర్ డివిజన్ లోని ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రచారం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను తిప్పి కొట్టడం పట్ల పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో కన్నా భారీ మెజారిటీతో బీఅర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.

## రేషన్ షాపుల్లో క్ ప్లాస్టిక్ బియ్యం కలకలం

### ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్న ప్రజలు



చేవెళ్ల అక్టోబర్21(ప్రజాపాలన):ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చౌకధరల దుకాణం నుంచి సరఫరా అయిన రెషన్ లో బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం రావడం పలువురు అవకయ్యారు. చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో ఎప్పటిలాగానే రేషన్ షాప్ లో బియ్యం తెచ్చుకుని అన్నం పండుకోవడానికి రాళ్లు నేరిగలు ఏమైనా ఉన్నాయా అని చూస్తున్న క్రమంలో, దామరగిద్ద గ్రామానికి చెందినతెలుగు జంగయ్య భార్య బాలమణి ఇంటిలో కనిపించడం, ఆందోళనకు గురిచేసింది,ప్రజల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న ఎలాగేన అని ప్రజలు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా తెలుగు మాలమణి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇస్తున్నరెషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం రావడం ఏంటని, రోజూ కూలి పని చేసుకొని, వ్యవసాయ పనులు చేసుకునేవాళ్ళం ఈ ప్లాస్టిక్ బియ్యాన్ని తిని చావాలా అని ఆవేదన వ్యక్తం చేశారు.


# కాంగ్రెస్ ఆశావహుల్లో టికెట్ టెన్షన్

## రెండో జాబితా విడుదలలో తీవ్ర జాప్యం

## ఐదు నియోజకవర్గాలపై ఇంకా రాని స్పష్టత

## అసంతృప్తులకు గాలం వేస్తున్న బీజేపీ, బీఎస్పీ

ఖమ్మం, అక్టోబరు 19 : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థుల రెండు జాబితాపై ఇంకా జాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీ బస్సుయాత్ర చేపడుతున్నందున మరికొన్ని రోజుల పాటు రెండో జాబితా ఖరారయ్యే అవకాశం కనిపించడంలేదు. దాంతో ఉమ్మడి జిల్లాలోని ఆ పార్టీ ఆశావహుల్లో ఆందోళన పెరిగిపోతోంది. మరోవైపు కాంగ్రెస్ జాబితాలో టికెట్లు దక్కనివారికి బీజేపీ గాలం వేస్తోంది. ఈ నేపథ్యంలోనే బీజేపీ, బీఎస్పీ వంటి పార్టీలు కూడా అభ్యర్థుల జాబితాను వెల్లడిచేయడంలేదు. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాకోసం బీజేపీ, బీఎస్పీ పార్టీలు కూడా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతానికి మొదటి జాబితాలో ఉమ్మడి జిల్లాలో మధిర నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, భద్రాచలం నుంచి ఎమ్మెల్యే పొదెం వీరయ్య పేర్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఖమ్మం నుంచి మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరులో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్లు మాత్రం అనధికారికంగా ప్రకటించారు.



దీంతో ఈ ఇద్దరు నేతలూ ప్రచారాన్ని ప్రారంభించారు. కొత్తగూడెం సీటును పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించడంతో. అక్కడినుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బరిలో దిగబోతున్నారు. మిగిలిన వైరా, సత్తుపల్లి, ఇల్లెందు, అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఇంకా ఖరారు కాలేదు. ఆయా నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న నాయకులు హైదరాబాదు, ఢిల్లీ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

**ఆశావహుల్లో ఆందోళన**

రెండో జాబితా ఆలస్యమవుతుండడంతో కాంగ్రెస్ ఆశావహుల్లో ఆందోళన పెరిగిపోతోంది,. వైరా నుంచి మాలోతు రాందాసునాయక్, బానోతు విజయాబాయి, బానోతు బాలాజీనాయక్, ధరావత రామ్మూర్తినాయక్ టికెట్లు ఆశిస్తున్నారు. వీరిలో ముగ్గురు నేతలకు పెద్ద నాయకుల అండ ఉండడంతో ఎవరికి టికెట్టు దక్కుతుందో తెలియని పరిస్థితి ఉంది. రాందాసనాయక్, బాలాజీనాయక్‌కు సీఎల్పీనేత భట్టి విక్రమార్క, రామ్మూర్తినాయక్ పేరును కేంద్రమాజీమంత్రి రేణుకాచౌదరి, విజయాబాయి పేరును పొంగులేటి సూచిస్తున్నారు. సత్తుపల్లి నుంచి మాజీమంత్రి సంబాని చంద్రశేఖర్, మట్టా రాగమయి, కొండూరు సుధాకర్, వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మానవతారాయ్ తదితరులు టికెట్లు ఆశిస్తున్నారు. మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ తనకు ఈసారి అవకాశం ఇవ్వాలని గట్టిగా పట్టుబడుతుండగా కొండూరు సుధార్‌కు టికెట్ ఇవ్వాలని పొంగులేటి పట్టుబడుతున్నారు. రాగమయికి టికెట్ ఇవ్వాలని కేంద్రమాజీమంత్రి రేణుకాచౌదరి పట్టుబడుతున్నారు. మరోవైపు వక్కలగడ్డ చంద్రశేఖర్ మాదిగ సామాజికవర్గం నుంచి తనకు అవకాశం ఇవ్వాలని, జిల్లాలో రెండు సీట్లలో ఒకటి మాదిగలకు కేటాయించాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను, ఏఐసీసీ ఎన్నికల కమిటీని కలిసి ఢిల్లీలో విజ్ఞప్తి చేశారు. మరోవైపు మంద కృష్ణమాదిగ ద్వారా కూడా చంద్రశేఖర్ టికెట్ ప్రయత్నాల్లో ఉన్నట్టు సమాచారం. తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తనకు అవకాశం ఇవ్వాలని మానవతారాయ్ పట్టుబడుతున్నారు. అశ్వారావుపేట విషయంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి, జాడే ఆదినారాయణ టికెట్ ఆశిస్తుండగా తాటి వెంకటేశ్వర్లు తనకున్న సీనియారిటీతోపాటు రేవంతరెడ్డితో ఉన్న పరిచయాలతో టికెట్‌పై దృష్టిసారించారు. సున్నం నాగమణికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జాడే ఆదినారాయణకు మాజీ ఎంపీ పొంగులేటి మద్దతు ఇస్తున్నారు. దీంతో ఈ ముగ్గురిలో ఎవరికి టికెట్ దక్కుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇల్లెందు టికెట్‌కు కూడా పోటీగట్టిగానే ఉంది. జడ్పీచైర్మన హోదాలో కోరం కనకయ్య చేరినందున ఆయనకు టికెట్ ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టి పట్టు పడుతున్నారు. పార్టీ అధిష్టానం కూడా కనకయ్యకే అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడమరో 30మంది టికెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. పినపాక నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ గాంధీతోపాటు చందా సంతోష్ తదితరులు టికెట్ ప్రయత్నాల్లో ఉన్నా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాయం వెంకటేశ్వర్లుకి గట్టి మద్దతు ఇస్తున్నారు. కాగా వామపక్షాల పొత్తులో బాగంగా కొత్తగూడెం స్థానాన్ని సీపీఐకి కేటాయించగా సీపీఎం జిల్లాలో ఒకసీటు కోసం పట్టుబడుతోంది. తమకు పాలేరు సీటు కావాలని కాంగ్రెస్ అధిష్టానంపై వత్తిడి తెస్తోంది. ఈ సీటు ఇవ్వని పక్షంలో సీపీఎంకు వైరా సీటు కేటాయించే అవకాశం ఉంది. కాగా వామపక్షాలకు పొత్తులో కేటాయిస్తున్న సీట్లలో వైఎసఆర్‌టీపీ తమ అభ్యర్థులను బరిలో దించే అవకాశం ఉంది. పాలేరులో వైఎస్ విజయలక్ష్మి, కొత్తగూడెంలో వైఎస్ షర్మిల పేరు తెరపైకి వస్తోంది. మరోవైపు బీజేపీ, బీఎస్పీలు కూడా కాంగ్రెసలో టికెట్ రానివారికి గాలం వేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొత్తగూడెంలో బీఆర్ఎస్ టికెట్ ఆశించి దక్కకపోవడం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతారన్న ప్రచారం జరుగుతోంది. ఆయన తెరవెనుక ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# కొనుగోళ్లకు సన్నద్ధం

## వానాకాలం వడ్ల సేకరణకు ఏర్పాట్లు

## జిల్లాలో 177 కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

## 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా

## దసరా తర్వాత ప్రారంభానికి చర్యలు

జనగామ, అక్టోబరు 20 : జిల్లాలో వర్షాకా లం ధాన్యం కొనుగోలుకు సంబం ధించి జిల్లా యంత్రాంగం సిద్ధమవుతోంది. కొను గోలు కేంద్రాల ఏర్పాటు, అవసరమైన వసతుల కల్పన, నిర్వాహకులకు శిక్షణ వంటి అంశాలపై అధి కారులు కసరత్తు చేస్తున్నారు. ఓ వైపు అధికారులంతా ఎన్నికల హడావిడిలో ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లను సైతం సజావుగా నిర్వహించాలని భావిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా వరి కోతలు ప్రారంభం అవుతుండడంతో కొనుగోలు ప్రక్రి యను మొదలు పెట్టాలని యంత్రాంగం నిర్ణయించిం ది. ఒకటి, రెండు రోజుల్లో కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి దసరా తర్వాత సెంటర్లను ప్రారంభించాల ని నిర్ణయానికి వచ్చారు. జిల్లాలో గత వానాకాలం వచ్చిన దిగుబడి, సేకరణను బట్టి ఈ ఏడాది దిగుబ డిని అంచనా వేసుకొని అందుకు తగ్గట్లుగా కొనుగోళ్ల కోసం ఏర్పాట్లు చేశారు. కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత అధికారులతో కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొనుగోలు, రవా ణాలో ఇబ్బందులు ఎదురుకాకుండా పకడ్బం దీగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో 177 కొనుగోలు కేంద్రాలు

వానాకాలం వడ్ల కొనుగోలుకు సంబం ధించి జిల్లాలోని 12 మండలాల పరిధిలో 177 ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల ని అధికారులు నిర్ణయించారు. గత ఏడాది వానాకాలం సీజన్‌లో 175 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈసారి అదే స్థాయిలో 177 కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఇందులో ఐకేపీ ఆధ్వర్యంలో 80, పీఏసీఎస్‌ల ఆధ్వ ర్యంలో 97 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 1.74 లక్షల ఎకరా ల్లో వరి సాగు చేయగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సెంటర్లకు వస్తుందని భావించా రు. కాని 1.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే వచ్చింది. కాగా.. ఈ సీజన్‌లో 1.90 లక్షల ఎకరాల్లో సాగు చేయగా 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నారు. దిగుబడి అయిన ధాన్యంలో రైతులు తినడానికి సన్నరకం ఉం చుకోగా కేంద్రాలకు గత ఏడాది లాగే సుమారు 1.10 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సెంటర్లకు వస్తుం దని భావిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల కోసం 28 లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉంచారు. వీటితో పాటు కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు.

**దసరా తర్వాత కేంద్రాల ప్రారంభం**

జిల్లాలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను దసరా తర్వాత ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే ఎడగారు పంట ధాన్యం కోతలు పూర్తయ్యాయి. జిల్లాలో ఈ సీజన్‌లో సుమారుగా 15 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎడగారు పంట ధాన్యం వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. వానాకాలం కోతలు కూడా అక్కడక్కడ ప్రారంభం కావడంతో త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు సన్నద్ధం అవుతున్నారు. సెంటర్ల ఏర్పాటుకు సంబంధించి కసరత్తు దాదాపు గా పూర్తయింది. దసరా తర్వాత ప్రారంభించనున్నారు. కేంద్రాల నిర్వాహకులకు ఒకటి, రెండు రోజుల్లో శిక్షణ ఇచ్చి ప్రారంభించాలని భావిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఆర్భాటం లేకుండా సాదాసీదాగానే కేంద్రాలను ప్రారంభిం చనున్నారు.

**కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నాం..**

**రోహిత్‌సింగ్, అదనపు కలెక్టర్**

వానాకాలం ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని 12 మండలాల పరిధిలో 177 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన కసరత్తు దాదాపుగా పూర్తయింది. ఒకటి, రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి దసరా తర్వాత కేంద్రాలను ప్రారంభిస్తాం. ధాన్యం అమ్మకం, విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

# వానాకాలం పంటకు వారబందీ

## గద్వాల ప్రాంతంలో కాలువ కింద పొట్టదశలో ఉన్న వరిచేను


## జూరాల ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారి..

## డిస్ట్రిబ్యూటరీ 0- 35వరకు నాలుగు రోజులు

## 36-38తో పాటు ఆర్డీఎస్ లింక్‌కు నాలుగు రోజులు

## ఆందోళనలో అన్నదాతలు

## అలంపూర్ రైతుల ప్రయోజనం కోసం చక్రం తిప్పిన నాయకులు



గద్వాల అక్టోబరు 19: జూరాల ప్రాజెక్టు కింద వారబందీ పద్ధతి నేటి నుంచి ప్రారంభమైంది. సాధారణంగా రబీలో పంట చివరిదశలో ఉండగా వారబందీ పద్ధతి పెట్టేవారు. కానీ జూరాల ప్రాజెక్టు చరిత్రలో వానాకాలం పంటకు వారబందీ పద్ధతి పెట్టడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది తగినంత వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులలో నీటి లభ్యత తగ్గిపోయింది. కర్నాటక ప్రాజెక్టుల నుంచి కనీసం సీఫేజ్ వాటర్ కూడ రాకపోవడంతో జూరాల ప్రాజెక్టులో రోజు రోజుకు నీటి లభ్యత తగ్గిపోతున్నది. దానికి తోడు ఆర్డీఎస్ కాలువకు నీళ్లు రాకపోవడం, తుమ్మిళ్ల ప్రాజెక్టు పంపులు ఎత్తిపోయడానికి తుంగభద్రలో నీళ్లు అందకపోవడంతో ఆర్డీఎస్ కింద సాగు చేసిన పంటలు ఎండిపోయే స్థితికి వచ్చాయి. పత్తి, మిరప, మొక్కజొన్న, కందులు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం ఆర్డీఎస్ కార్యాలయం ముందు రైతులు ధర్నా చేశారు. స్పదించిన అధికారులు పంటలను కాపాడేందుకు వారబందీ పద్ధతిని పాటించాలని నిర్ణయం తీసుకున్నారు.

**సాగుకు వారబందీ ఇలా..**

జూరాల కుడి ప్రధాన కాలువ 0 నుంచి 38 డిస్ట్రిబ్యూటరీ వరకు 30వేలు ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. దానికి తోడు మోటార్లు ఇతర మార్గాల ద్వారా అదనంగా మరో 20వేల ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారు. ఇక్కడి వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగు నీరు అందుతోంది. కానీ ఆర్డీఎస్ రైతులు పంటలు ఎండిపోతున్నాయని నిరసన తెలపడంతో వాటిని కాపాడేందుకు ఆర్డీఎస్ లింక్ కెనాల్ ద్వారా సాగునీటిని అందించాలని అధికారులు నిర్ణయించారు. ఆర్డీఎస్ లింక్ కెనాల్ కింద దాదాపు 30వేల ఎకరాలలో పత్తి, మిరప, మొక్కజొన్న, కందులు సాగుచేశారు. వీటిని కాపాడేందుకు 0-నుంచి 35వ డిస్ట్రిబ్యూటరీ వరకు నాలుగు రోజులు వారబందీ పద్ధతిలో నీళు అందించి ఆ తర్వాత నాలుగు రోజులు 36నుంచి 38వ డిస్ట్రిబ్యూటరీతో పాటు ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు నీళ్లు అందించాలని నిర్ణయించారు. ఇది శుక్రవారం నుంచి అమలు చేస్తున్నారు.

**చక్రం తిప్పిన అలంపూర్ నాయకులు**

ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు జూరాల కాలువ ద్వారా రబీపంట సాగుకు మాత్రమే నీళ్లు ఇవ్వాలి. ఖరీఫ్‌లో ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల ద్వారా సాగునీళ్లు అందించాలి. కానీ ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆర్డీఎస్ ద్వార, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్‌లో కూడ సాగునీరు అంద డం లేదు. ఆర్డీఎస్ కింద పత్తి, మిరప, మొక్కజొన్న, కందులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతుల పంటలను కాపాడేందుకు అలంపూర్ నాయకులు చక్రం తిప్పారు. జడ్చర్ల సభలో పాల్గొన్న సీఎం దృష్టికి పరిస్థితిని తీసుకపోవడంతో సీఎం కేసీఆర్ ఈఎన్‌సీకి ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. దీంతో అధికారులు ఆఘమేఘాల మీద నిర్ణయాలు తీసుకొని వారబందీ పద్ధతిని అమలు చేస్తున్నారు. దీంతో జూరాల కాలువ కింద 0-34 డిస్ట్రిబ్యూటరీ వరకు దాదాపు 25వేల ఎకరాలలో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్టదశలో ఉంది. ఈ సమయంలో పంటకు ఎక్కువ నీళ్లు అవస రం అవుతాయి. కానీ అధికారులు వారబందీ పద్ధతిలో 35 వరకు నాలుగు రోజులు మాత్రమే నీళ్లు ఇస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 22,అక్టోబరు 2023

# తలెత్తుకునేలా ఇల్లు..

'బతుకమ్మ పండుగ వత్తే బిడ్డ ముందుగాలొస్తది, దసరాకు అల్లుడు దిగుతడు. పెద్దపండుక్కు బిడ్డా, అల్లుడు వస్తాంద్రని సంబురపడాల్నా, అల్లుడొచ్చినంక ఎట్ల సర్దుకునుడని ఆగం కావాల్నో తెలియని పరిస్థితి. ఉన్నదొక్క అర్ర, ఎనుక చిన్న శాయవానా. వండిన గంజులన్నీ ఇంట్లకు దెచ్చి గిన్నెల్ల అన్నం పెట్టుకొని మంచంలొగలు, పీటేసుకొని ఒగలు తినేలా అలవాటుపడ్డ జీవితం. అల్లుడొచ్చినంక గూడా ఇట్లనే ఒక్కటే అర్రల ఎదురెదురుగా కూసోని తినుడు సానా కట్టం.పోనీ బిడ్డను, అల్లున్ని ఇంట్లుంచి మనం బైటికెల్లి తిందామా అంటే అంతా మురుగునీరు కంపు, రోడ్డు మీద వచ్చేటోళ్లు, పోయేటోళ్లు చూసేటట్టు అంతా పరాగతే. ఏం చెయ్యాల్నో ఏందో ఎటూ పొద్దు పోతలేదు, ఏం తోస్తలేదు. దేవుడా నువ్వే దిక్కు. అల్లునికి మర్యాదలు తక్కువ గాకుండా, ఇంటికొచ్చినోడు అల్గిపోకుండా ఉండేట్టు సూడు స్వామీ..' ఇది తెలంగాణ పల్లెల్లో డబుల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వక ముందు సామాన్యుడి బతుకు చిత్రం.ఇల్లు కట్టడానికి చేసిన అప్పు, పెళ్లి కోసం చేసిన రుణభారం ఎప్పటికీ తీరదు. వాటితో వచ్చే అనుభవం మరెప్పటికీ కలుగదని గమనించిన పెద్దలు అప్పుడెప్పుడో 'ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు' అని ముందుతరాలకు చెప్పారు. ఇల్లు కట్టడమంటే ఎంత కష్టమైన పనో వారి మాటల వెనుక నిగూడార్థం. ఇల్లుపై పెట్టిన పెట్టుబడి తీరదు. తెచ్చిన అప్పులకు మిత్తీలు పెరుగక ఆగవు. పండిన పంటంతా అప్పులకు, వడ్డీలు కట్టుడుకే సరిపోతుంది. ఇన్ని కష్టాల్లో సొంతిల్లు కట్టుకోవాలని ఆలోచన చేయడం, దాన్ని కార్యాచరణ దిశగా ముందుకు తీసుకెళ్లడం నిజంగా ఓ సవాల్. అంతకు మించి సాహసమే. రాష్ట్ర ఆవిర్భావానికి ముందున్న కాంగ్రెస్, టీడీపీలు ఇళ్లను రాజకీయ అవసరాలకు వాడుకున్నాయి తప్ప పేదోడి అక్కర తీర్చేందుకు ఏ మాత్రం ప్రయత్నించలేదు. ఇందిరమ్మ ఇల్లు పేరుతో అప్పటి సర్కార్ కట్టిచ్చిన కొంప ఉండటానికి పనికిరాకుండా, వాడటానికి వీలు కాదన్నట్టుగా.. 'ఉన్నదా బసవా అంటే ఉన్నది..' అన్నట్టుగా ఉండేది. అదీ కాకుండా ఆ ఊర్లోకి వెళ్తుంటే ఎదురుగా దిష్టిగుమ్మాలుగా దర్శనమిచ్చేవి. డిక్కి రూమ్‌లు, గట్టిగా తంతే కూలే గోడలతో దూరం నుంచి చూడటానికే కొంప అనిపించేది తప్ప, దగ్గరికెళ్లి చూస్తే 'ఎల్లిపోయిన కొంప'గా తోచేది. అది ఇల్లా, లేదంటే స్నానం చేసేందుకు కట్టుకున్న చిన్నరూమా అన్నట్టు తోచేవి. 'ఇల్లు కట్టిస్తే ఇంటిల్లిపాది సంబురపడాలి. తరతరాలకు ఒక వరంగా ఉండాలి'. అనేది ప్రత్యేక రాష్ట్రం లో బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన ఆలోచన. పండుగొచ్చి నా.. పబ్బుమొచ్చినా, ఆపదొచ్చినా.. సంపదొచ్చినా ఇంటోళ్లంతా కలిసి ఒక్కచోట కలుసుకొని, మంచి, చెడులు ముచ్చటించుకుంటూ గడిపేలా ఇల్లు ఉండాలని పార్టీ అధినేత కేసీఆర్ భావించారు. ఉమ్మడి ఏపీలో అప్పటి ప్రభుత్వాలు ఇళ్ల పేరిట చేసిన కుట్రలు, అగ్గిపెట్టెల మాదిరి నిర్మాణాలతో జరిగిన తప్పిదాలను తిరిగి చేయొద్దనే సంకల్పంతో ఇంజినీర్లతో చర్చించారు. తెలంగాణ సర్కార్ కట్టించి ఇయ్యబోయే ఆ ఇల్లు, అప్పటికే దగాపడిన తెలంగాణ ప్రజలకు మరోమారు మోసం చేసేదిగా ఉండొద్దనే ఆలోచన చేశారు. కుటుంబమంతా కులాసాగా గడపాలనే సుదీర్ఘ చూపుతో ప్రణాళిక రచన చేశారు. మరీ ముఖ్యంగా పిల్లలు ఎదుగుతున్నప్పుడు ఇల్లు చిన్నదైతే కలిగే ఇబ్బందులు, ఆ టైంలో తల్లిదండ్రులు పిల్లల కష్టాలను చూడలేక పడే మానసిక సంఘర్షణను అధిగమించేలా ఇంటి నిర్మాణం జరగాలని గట్టిగా నిర్ణయించుకున్నారు.కలల సౌధం డబుల్ బెడ్రూమ్. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదోడికి సొంతిల్లు ఉండాలనే కేసీఆర్ సంకల్పం నుంచి వచ్చిందే రెండు పడక గదుల ఇల్లు. పొద్దుపోయే వరకు టీవీ చూసుకుంటూ కూర్చుంటే పొద్దంతా కట్టం చేసొచ్చిన అవ్వయ్యకు ఇబ్బంది కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎండలబడొచ్చిన తల్లిదండ్రులు రాత్రిపూట బుక్కెడు బువ్వ తిన్న తర్వాత యాష్టకొచ్చి నిద్రించడానికి ప్రత్యేకంగా ఓ గది ఉండేలా, టీవీ చూసి, చదువైన తర్వాత పిల్లలు కూడా ప్రశాంతంగా నిద్రించేలా మరో గది ఉండేలా రాష్ట్ర సర్కార్ పక్కా ప్రణాళికతో ఇంటి నిర్మాణం చేయించింది. హైదరాబాద్ రాష్ట్రం నుంచి ఏపీలో కలిసిన తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టుగా మారిన తీరు, ప్రత్యేక రాష్ట్రంలో మరోమారు కావొద్దని ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు బీఆర్‌ఎస్ సర్కార్ గట్టి నిర్ణయం తీసుకుంది. గ్రామాల వారీగా అర్హుల జాబితాలు తీసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిపి రెండు పర్యాయాలు బీఆర్‌ఎస్ సర్కార్ తన కర్తవ్యాన్ని ఎక్కడా విస్మరించకుండా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించి పకడ్బందీగా కేటాయించింది.ఇల్లున్నదంటే గర్వం. ఇల్లంటేనే సర్వస్వం. పదేండ్ల కిందటి వరకు తల దించుకొని ఇంట్లోకి వెళ్లాల్సిన దుస్థితికి తెలంగాణ సర్కార్ చరమగీతం పాడింది. హుందా గా, నిటారుగా తలెత్తుకుని ఇంట్లోకి వెళ్లేలా, ఇంటినే చూస్తూ, ఇది కదా నేను కలలుగన్నది అనేలా ప్రజలంతా ఖుషీ అయ్యేలా ఇంటిని నిర్మించి ఇచ్చింది. ఇంటికెవరైనా వస్తే ఎలా తప్పించుకుందామా.. అనే దుస్థితి నుంచి, దారిని పోయే వేలు విడిచిన చుట్టాలను కూడా సగర్వంగా ఇంటికి పిలుచుకొని మర్యాదలు చేసేలా సౌకర్యాలు కల్పిస్తూ కట్టించిన ఇళ్లను బహుమతిగా పంపిణీ చేసింది. రెండు పర్యాయాలు అప్రతిహతంగా సాగిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు ఇప్పుడు మరో మారు రికార్డు దిశగా దూసుకెళ్లేలా సీఎం కేసీఆర్ ప్రకటించారు.ఈ విడత తిరిగి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఘంటాపథంగా ప్రకటించి తానేంటో మరోమారు సమస్తానికి తెలియజెప్పారు. పోటీల కోసం వేలం వెర్రిగా ప్రకటనలు గుప్పించడం కాదు, ప్రజల కష్టాలు తెలుసుకుని తీర్చడానికి శాయశక్తులా కృషిచేసే దిశగా ప్రయత్నాలు చేయాలని చెప్పకనే చెప్పారు. గృహమే కదా స్వర్గసీమ అన్నట్టుగా నూరేండ్లు మనగాల్సిన కట్టడాన్ని నవ్వుల పాలు చేసేందుకు ఉబలాటపడుతున్న కొన్ని స్వార్థశక్తుల 'హస్తాల్లో' ఇళ్లు బందీ కావొద్దని తన మనస్సులో మాటను అందరిముందు ప్రకటించారు. ఇల్లు కట్టిండు అంటే 'వాడికేంట్రా ఉన్నోడు' అని భావించే పోకడలను తుదముట్టించి 'ఇల్లుదేమున్నదిరా.. బీఆర్‌ఎస్ పాలనలో ఇప్పుడది అందరికీ సుసాధ్యమే కదా..' అని ప్రతి నిరుపేద ధైర్యంగా కలలుగనే రోజును కళ్లముందుంచింది. పేదోడి కష్టాన్ని బాపేందుకు తపిస్తున్న ప్రస్తుత తీరును అర్థం చేసుకుందామా.., భ్రమల్లో విహరింపజేస్తున్న తీరును నమ్మి మునుగుదామా.. ఇక నిర్ణయం మనదే.

# "నిష్కళంక పీపుల్స్ కలెక్టర్ శంకరన్"

## 91వ జయంతి అక్షరనివాళి

ఆధునిక భారత సమాజ నిర్మాణానికి సంస్కర్తలు, త్యాగధను లెందరో భాగస్వాములైనారు, చరిత్రలో మరీ హీనంగా, దీనంగా, సాంఘిక దురాచారాల పేరిట మనుషుల మధ్య గీసిన అంతరాల నిర్మూలన కోసం, ఎందరో భిన్న వర్గాలేకాక, ఛాందస కుటుంబాల నుండీ కూడా మానవతా వాదులు, సంస్కర్తలు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. వారిలో ఎస్.ఆర్.శంకరన్ ఒకరు. ప్రత్యేకంగా చెప్పాలంటే, వీరు సద్బ్రాహ్మణ, తమిళ కుటుంబంలో జన్మించి, ఐ.ఏ.ఎస్. కు ఎంపికై, అట్టడుగు వర్గాల విద్యా,సాంఘిక అభివృద్ధి కోసం పరితపించి, చివరికి తాను బ్రహ్మచారిగానే ఉండి, స్వంత ఇల్లు కూడా లేకుండా, ఎంతో నిరాడంబరంగా జీవించాడు. వారికోసం తన జీవితం అంకితం చేసిన సర్వోత్తమ అధికారి వీరి 91వ జన్మదినం సందర్భంగా వీరు చేసిన విధులు, త్యాగాలు, సంస్కరణలు ఒక్కసారి గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పిద్దాం..ఎస్ ఆర్ శంకరన్ గారు పుట్టింది ,1934 అక్టోబర్ 22న తంజావూరులో తమిళ బ్రాహ్మణ కుటుంబంలో. కామర్స్ డిగ్రీ పూర్తి చేశాక 1956 లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ లో చేరి, అందులో లెక్చరర్ గా పనిచేసారు. 1959లో కర్నూలు జిల్లా నంద్యాల సబ్ కలెక్టర్ గా, నెల్లూర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, ఆదిలాబాద్, ఖమ్మం, జిల్లాల కలెక్టర్ గా పనిచేసారు. శంకరన్ గారు నిర్వహించిన బాధ్యతలు, అందించిన సేవలు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక్క ఏడాదిలోనే 120కి పైగా జీవోలు జారీ చేసి, అప్పటి హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమశాఖగా మార్చడానికి సంబంధించిన జీవో కూడా ఒకటి. సమీకృత ఆదివాసీ అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) లను ఏర్పాటు చేయడంలో, గిరిజన ఉప ప్రణాళికలను ప్రవేశ పెట్టడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. 1984లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటిని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక అంశాలలోరాణించటానికి తగిన విధానాలు రూపొందించారు. ఐఏఎస్ అధికారులు సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఏ స్థాయిలో సేవచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చో ప్రత్యక్షంగా ఆచరించి చూపించిన మహనీయుడు. రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పాలనా విభాగాలేవైనా సరే వారి ప్రథమ కర్తవ్యం అణగారిన వర్గాల సమస్యల పరిష్కారమే



అని నమ్మి ఆచరించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల బాగుకోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాలనా వ్యవస్థను పరుగులు పెట్టించిన ఘనత ఆయనదే.

1971-73 మధ్యకాలంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఉన్న కుమార మంగళం వద్ద స్పెషల్ అసిస్టెంట్ సెక్రటరీగా బొగ్గు గనులను జాతీయం చేయటంలో వీరి పాత్ర అత్యంత కీలకమైనది. బొగ్గగని కార్మికులను బానిసలుగా చూస్తున్న స్థితిలో వారికి రాజ్యాంగ పరమైన హక్కులను కల్పించడంలో 1976లో వచ్చిన వెట్టిచాకిరీ నిషేధ చట్టం వీరి కృషి ఫలితమే. త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అక్కడ కేంద్ర పారా మిలటరీ దళాల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు తన శక్తి మేర ప్రయత్నం చేశారు. తాను పని చేసిన ప్రతిచోట ప్రజలు ఆయనను 'ఐఏఎస్ గాంధీ' అని పిలిచేవారు.

పదవీ విరమణ అనంతరం తనకు వచ్చిన పెన్షన్ కూడా పేద ఎస్సి, ఎస్టీ విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు. అట్లాగే, పదవీ విరమణ అనంతరం, ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల కోసం మానవతా దృక్పథంతో మేధావులతో కూడిన 'పౌర స్పందన వేదికను ' ఏర్పాటు చేశారు.

దేశచరిత్రలోనే దీనిని ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించవచ్చు.దళిత, మానవ హక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్‌తో కలిసి 'సఫాయి కర్మచారి అందోళన్ ' అనే సంస్థను స్థాపించి, పాకీ పనివారి విముక్తి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించి, ప్రభుత్వం వారి సంక్షేమం మీద దృష్టి సారించేలా చేశారు. ఆ ఉద్యమం వల్ల ఎంతోమంది చేతితో మలం ఎత్తే అమానవీయ విధుల నుంచి విముక్తి పొందారు. ఆ సంస్థకు మార్గదర్శకుడిగా పనిచేశాడు. 'ప్రజల ఐఏఎస్ అధికారి' గా మహోన్నత మానవతా వాదిగా శంకరన్ నిలిచారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా సర్వీస్ నుండి పదవీ విరమణ పొంది, కేంద్ర ప్రభుత్వానికి మారారు, ఈ కాలంలో, 1985 నాటి కారంచేడు ఊచకోత బాధితుల పునరావాసం కోసం పనిచేశాడు, 1997లో 'కన్సర్న్డ్ సిటిజన్స్ కమిటీ' పేరుతో ఒక సామాజిక వేదికను నిర్వహించాడు, ఇది తిరుగుబాటు దారుల బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలను నిరసిస్తూ మిలిటెన్సీని నిరసించింది. తిరుగుబాటుదారులు ఆహార భద్రతపై 2003లో భారత సర్వోన్నత న్యాయస్థానం కమీషనర్‌గా నియమిం చబడ్డారు, అక్కడ రెండేళ్లు పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం 2004లో తీవ్రవాదులతో శాంతిచర్చల కోసం ఆయనను ప్రధాన సంధానకర్తగా నియమించింది. వీరు, ప్రభుత్వం మరియు తీవ్రవాదుల మధ్య రెండు రౌండ్ల చర్చలకు మధ్యవర్తిత్వం వహించారు, అయితే ప్రభుత్వం పూర్తి నిరాయుధీకరణకు పట్టుబట్టడంతో చర్చలు ఫలవంతం కాలేదు.బీ అయితే, దేశంలోనే మావోయిస్టులు ప్రభుత్వంతో చర్చలకు అంగీకరించిన మొట్టమొదటి సంఘటన ఇది. మాలావత్ పూర్ణ అనే గిరిజన యువతి, ఆనంద్ లు కలిసి, మే 2014 లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అతిచిన్న వయస్కులుగా అధిరోహించి, వీరు బి.ఆర్.అంబేద్కర్ మరియు శంకరన్ లు చేసిన సేవలకు గౌరవ సూచకంగా వారి ఛాయాచిత్రాన్ని అక్కడ నెలకొల్పారు. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం వీరి గౌరవార్థం సాంఘిక సంక్షేమ శాఖలో 'ఉత్తమ అవుట్ గోయింగ్' విద్యార్థికి 'ఎస్సార్ శంకరన్ గోల్డ్ మెడల్ వార్షిక అవార్డు'ను ఏర్పాటుచేశారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ లో రూరల్ లేబర్‌పై చైర్-ప్రొఫెసర్‌షిప్ కు 'ఎస్ఆర్ శంకరన్ చైర్' గా పేరు పెట్టారు. ఆధార్ బయోమెట్రిక్ సిస్టమ్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో విఆర్ కృష్ణయ్యర్‌తో కలిసి పాల్గొన్నారు,ఈవిధానం యొక్క ప్రయోజనాన్ని నిర్ధారించి మరియు పద్ధతిని పూర్తిగా ప్రజలకు వివరించిన తర్వాతే అమలు చేయాలని పేర్కొన్నారు. ఒకసారి లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరీకి అధిపతిగా ఎంపికయ్యారు, ఇది ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు శిక్షణసంస్థ, అయితే ఈసంస్థలో నిజాయితీ అధికారిగా శంకరన్ తన ఆదర్శాలను ప్రచారం చేస్తారనే భయంతో ఆ ఎంపిక రద్దు చేశారు. చివరిగా హైదరాబాద్‌లో 2010 అక్టోబర్ 7న, శంకరన్ 75 ఏళ్ళ వయస్సులో గుండెపోటుతో మరణించారు. అతని మేనకోడలు వేలాది మంది ప్రజల సమక్షంలో అంత్యక్రియల చితిని వెలిగించారు. వీరు మరణించిన ఒక సంవత్సరం తర్వాత, 2011లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది, ఒక సివిల్ సర్వెంట్‌కు ప్రభుత్వం విగ్రహం ఏర్పాటు చేసి సత్కరించటం ఇదే మొదటిసారి. సమాజానికి ఆయన చేసిన సేవలకు 2005లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించింది. (కానీ తిరస్కరించారు).ఒక సందేశం : ప్రస్తుత సమాజంలో కొందరు ఉన్నతాధికారులు విధి నిర్వహణలో ఎన్నో ఆరోపణలు, మరెన్నో అవినీతి మరకలతో మచ్చ తెస్తున్నారు. నిజానికి శంకరన్ గారి జీవితాన్ని గనుక ఇటు విద్యార్థులకు, అటు సివిల్ సర్వీస్ లో శిక్షణపొందే వారికి, ఒక పాఠంగా భోదిస్తే, ఎంతో స్ఫూర్తికల్గిస్తూ వారిలో సత్ప్రవర్తనకు అవకాశం ఉంటుంది. మరీ ముఖ్యంగా రాజ్యాంగ ఫలాలు అందుకున్న ఆయావర్గాలకు చెందిన అధికారులు, ఉన్నత ఉద్యోగులు శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, తమ వర్గాల సామజిక అభ్యున్నతి కోసం 'పేబ్యాక్ టు సొసైటీ ' పేర అంకిత భావంతో పనిచేస్తే సమాజం మరెంతగానో అభివృద్ధి చెందుతుంది. శంకరన్ గారు నిరుపేదల సేవే సిసలైన ప్రజాపాలన అని నిరూపించి కోట్లాది మంది దళిత ఆదివాసీ జీవితాల్లో వెలుగులు నింపిన అసలు సిసలు ప్రజాసేవకుడు, అధికారి ఐఏఎస్ శంకరన్ గారు, వీరు గొప్ప సాంఘిక సంస్కర్త, నిజమైన ఆదర్శవాది. వీరిసేవలు చిరస్మరణీయం!!

**దాసన్నగారి కృష్ణమూర్తి**

# పెన్షన్ హక్కు..

ఇటీవల కాలంలో దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన అంశాల్లో పెన్షన్ కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్న నూతన పెన్షన్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా గడవ వలసిన జీవితాలు ఈ విధానంతో ప్రశ్నార్థకంగా మారుతుండటమే దీనికి కారణం. శక్తియుక్తులన్నీ ఉద్యోగులుగా ఖర్చు చేసిన తరువాత, మిగిలిన జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి ఉద్దేశించిందే పెన్షన్! అయితే, అటువంటి పరిస్థితి నిజంగా ఉందా అంటే లేదు అన్నదే సమాధానం. అనేక రంగాల మాదిరే ఈ విషయంలోనూ మనదేశానిది అథమస్థానమే.అమెరికాకు చెందిన కన్సల్టింగ్ కంపెనీ మెర్సర్, స్వచ్ఛంద సంస్థ సిఎఫ్ఎ ఇన్‌స్టిట్యూట్ కలిసి సంయుక్తంగా విడుదల చేసిన తాజా ప్రపంచ పెన్షన్ సూచీ (2023)లో భారతదేశ స్థానం చివరి నుండి మూడవది ! మొత్తం 47 దేశాల్లో ఆ సంస్థ సర్వే నిర్వహించగా భారత్ 45వ స్థానంలో నిలిచింది. 2022 లో 44 దేశాలకుగాను మన దేశం 41 వ స్థానంలో నిలిచింది. అంటే గత ఏడాదితో పోల్చినా మన స్థానం మరింత దిగజారిందన్నమాట. ఇదీ సీనియర్ సిటిజన్లకు మనం ఇస్తున్న గౌరవం! ఈ వాస్తవాన్ని గుర్తించి, మెరుగైన విధానాన్ని రూపొందించడానికి మన పాలకులు సిద్ధపడకపోవడమే విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ రిపోర్టును తిరస్కరించినట్టే దీనిని కూడా మోడీ ప్రభుత్వం తిరస్కరించింది. 2021లో పెన్షన్ సూచీలో భారత్ చివరిస్థానంలో నిలవడంతో



పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చింది. దీనిపై వివరణ ఇచ్చిన ప్రభుత్వం ఆ సూచికలో విశ్వసనీయ సమాచారం లేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోలేదని ప్రకటించింది. ఆ తరువాతైనా పెన్షన్ విధానంలో మెరుగైన మార్పులు తీసుకువచ్చిందా అంటే అదీ లేదు. ఏటికేడాది దిగదిడుపే ! నిజానికి, మెర్సర్-సిఎఫ్ఎ ఇన్‌స్టిట్యూట్ గత పదిహేను సంవత్సరాలుగా విడుదల చేస్తున్న గ్లోబల్ పెన్షన్ ఇండెక్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది.తాజా సర్వేను 64 శాతం ప్రపంచ జనాభాకు ప్రాతినిధ్యం వహించేలా 47 దేశాల్లో ఈ సర్వే జరిగింది. ఆ దేశాల్లోని పెన్షన్ విధానాలను సమగ్రంగా అధ్యయనం చేయడంతో పాటు, 50 అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సర్వేలో 85 పాయింట్లతో నెదర్లాండ్స్ మొట్టమొదటి స్థానంలో నిలవగా, 83.5 పాయింట్లతో ఐస్‌ల్యాండ్ రెండవ స్థానంలో, 81.3 పాయింట్లతో డెన్మార్క్ మూడవ స్థానంలో నిలిచాయి. 45వ స్థానంలో నిలిచిన భారత్‌కు 45.9 పాయింట్లు దక్కగా, 42.3 పాయింట్లతో అర్జెంటీనా చిట్టచివరన నిలిచింది. అమెరికాతో పాటు మధ్యస్థంగా ఉన్న అనేక దేశాలు తీసుకురావాల్సిన మార్పులను పేర్కొన్న నివేదిక, చైనా, కొరియా, సింగపూర్, జపాన్ వంటి దేశాలు మెరుగైన విధానాలను అమలు చేస్తున్నాయని తెలిపింది. అదే సమయంలో భారత్ పనితీరుపై అది పెదవి విరిచింది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా దుర్భరమౌతున్న బతుకులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులు, అంతకంతకు భారమౌతున్న వైద్య ఖర్చుల తీరును ప్రస్తావించిన నివేదిక వీటిని తట్టుకునే విధంగా పెన్షన్ విధానాలను రూపొందించాలని ప్రపంచ దేశాలకు సూచించింది. మెరుగైన పెన్షన్ విధానం కోసం దేశంలోనూ, ప్రత్యేకించి మన రాష్ట్రంలోనూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సాగిస్తున్న పోరాటాన్ని ఈ నేపథ్యంలోనే చూడాలి. ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఉద్యోగ విరమణ అనంతరం గౌరవ ప్రదమైన జీవితం కోసం పాత పెన్షన్ విధానం కావాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి భిన్నంగా కంట్రిబ్యూషన్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్‌ను వీరు తిరస్కరిస్తున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం అమలు చేస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సాధ్యం కాదని, ఖజానాపై పెను భారం పడుతుందని చెబుతుండటం విచిత్రం! ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మొండి వైఖరికి నిరసనగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమైనాయి. క్షేత్రస్థాయికి పోరాటాన్ని తీసుకుపోవడంలో భాగంగా జిల్లా, మండల స్థాయిల్లోనూ దీక్షలు చేపట్టనున్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉపాధ్యాయ నేతలు ఇచ్చిన పిలుపు అత్యంత సముచితమైనది. గౌరవప్రదమైన పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు. ఉద్యోగుల హక్కు! అని నినదిస్తూ ఇటీవల ఢిల్లీలో భారీ ర్యాలీ జరిగింది. రాష్ట్రంలోనూ అంచెలంచెలుగా ఈ పోరాటం విస్తృత మౌతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలి.

# ఇవేం నీ'బంధనాలు'?

## ఎన్నికల కోడ్ పేరిట మద్యం డబ్బు సీజ్
## ఇప్పటికే రెండు దుకాణాల నగదు స్వాధీనం
## మరో రెండు షాపుల సొమ్ములు తిరిగి అప్పగింత
## గిరాకీ సమయంలో దాడులతో లబోదిబో మంటున్న వ్యాపారులు

ఖమ్మం అక్టోబరు 19: ఎన్నికలొస్తే మద్యం వ్యాపారం మూడు విస్కీ సీసాలు.. ఆరు బీరు బాటిళ్లుగా వ్యాపారం జరుగుతుందని ఆశించిన వ్యాపారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. 90శాతం బెల్ట్‌షాపులు బంద్ కావడంతో సాధారణ రోజుల్లో జరిగే అమ్మకాల కంటే 50శాతానికి పైగా అమ్మకాలు పడిపోయాయి. పైగా ఉదయం నుంచి రాత్రి వరకు వైన్సలో అమ్మకాలు జరిపి డబ్బును ఇంటికి తీసుకెళ్లే క్రమంలో.. ఫ్లైయింగ్, ఇతర తనిఖీ అధికారులు వాటిని ఎన్నికల సొమ్ములంటూ స్వాధీనం చేసుకుంటున్నారు. వారి వద్ద ఉన్న ఆధారాలను చూపుతున్నా కొందరు ఎన్నికల అధికారులు డబ్బులను సీజ్ చేసి కేసులు పెడుతున్నారని, ఇవేం నిబంధనలు పెడ్తున్నారని జిల్లాలోని వైన్స వ్యాపారులు లబోదిబోమంటున్నారు. మంగళవారం రాత్రి ఖమ్మంనగరంలోని ఓ వైన్స యజమాని మద్యం అమ్మకాలు కాగా వచ్చిన రూ.2.50లక్షల డబ్బులను ఇంటికి తీసుకెళ్తుండగా ఎన్నికల తనిఖీ అధికారులు వాహనాన్ని ఆపి డబ్బును పట్టుకున్నారు. తాను ఖమ్మంనగరంలోని పలానా వైన షాప్ యజమానిని, తమ షాపులో ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మకాలు జరగ్గా.. వచ్చిన డబ్బును ఇంటికి తీసుకెళుతున్నా అంటూ ఆధారాలు చూపారు. అయినా అధికారులు ఆ మద్యం వ్యాపారి నుంచి డబ్బును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ఆధారాలను తీసుకొని వస్తే డబ్బులు ఇస్తామని చెప్పారు. కానీ అధికారులు 24గంటల తర్వాత ఆ డబ్బును సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

**గిరాకీ సమయంలో తనిఖీలు**

నిత్యం రాత్రి 7గంటల నుంచి 10గంటల వరకు మద్యం షాపుల వద్ద గిరాకీ ఎక్కువ ఉంటుంది. ఆ సమయంలోనే వైన్స వ్యాపారం జరుగుతుంది. అయితే వైన్సలో స్టాక్‌ను పరిశీలించేందుకు ఎన్నికల తనిఖీ బృందాలు రాత్రి 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు దుకాణాలకు వెళుతుండటంతో ఇటు మందుబాబులు, అటు వ్యాపారులకు ఇబ్బందిగా మారుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇప్పటికే బాధితులుగా నలుగురు వ్యాపారులు**

ఖమ్మం జిల్లాలో 122వైన్స షాపులు ద్వారా మద్యం ప్రియులకు మద్యం అమ్మకాలు జరుపుతుంటారు. అమ్మకాల మేరకు రోజుకు ఒక్కో దుకాణానికి రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వ్యాపారం జరుగుతుంది. ఇలా మూడు నాలుగురోజులు నిల్వ ఉంచిన డబ్బులను తిరిగి వ్యాపారులు డీడీలు తీసి తిరిగి మద్యం కొనుగోలుకు వాడుతుంటారు. ప్రతీ మద్యం దుకాణంలో పనిచేసే మేనేజరు నుంచి ఇతర సిబ్బంది వరకు ఎక్సైజ్‌శాఖనుంచి నౌకర్‌నామా ధ్రువపత్రాలను జారీ చేస్తారు. రాత్రి సమయంలో దుకాణాల నుంచి ఇంటికి వెళ్లే సిబ్బందిని పోలీసులు తనిఖీలు చేసే సందర్భంలో నౌకర్‌నామా పత్రాన్ని చూపటం కోసం ఏర్పాటు చేశారు. అయితే వైన్స యాజమాన్యాలు, సిబ్బంది వివరాలు ఎన్నికల విధుల్లోనే ఉమ్మడిగా పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి తెలుసుకునేందుకు కూడా అవకాశం ఉంటుంది. ఇప్పటికే మధిర ఎక్సైజ్‌స్టేషన పరిధిలో ఒకటి, ఖమ్మం ఎక్సైజ్ పరిధిలో ఒకటి, ఖమ్మం రూరల్ ఎక్సైజ్ స్టేషన పరిధిలోని రెండు దుకాణాల్లో డబ్బులను పట్టుకున్నారు. దీంతో ఎక్సైజ్‌శాఖ అధికారులు జోక్యం చేసుకోవడంతో ఖమ్మంరూరల్ స్టేషన పరిధిలోని రెండు దుకాణాల డబ్బులను తిరిగి యాజమాన్యాలకు అప్పగించారు. ఎన్నికల నిబంధనలకు తాము కట్టుబడి ఉ ంటామని వైన్స్ వ్యాపారం డబ్బును సీజ్ చేయడంతో తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వైన్స వ్యాపారులు గగ్గోలు పెడ్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు స్పందించి చట్టబద్ధంగా వ్యాపారం చేసిన డబ్బులను సీజ్ చేయవద్దని వైన్స నిర్వాహకులు కోరుతున్నారు.


# బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ధాన్యంలో కోతలే..



కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు 19: బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే రైతులు పండించిన వరి ధాన్యానికి కోతలు తప్పవని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, రైతులు పండించిన వరి ధాన్యానికి కేంద్రమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ఆరుగాలం శ్రమించి రైతులు వరి పండిస్తే క్వింటాల్‌కు 10కిలోల ధాన్యం కోతలు విధిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 23పంటలకు మద్దతు ధర ఇస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే కుటుంబ పరిపాలన పోయి ప్రజల పరిపాలన వస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే ప్రజలంతా బీజేపీకే ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చాక గ్రామ గ్రామాల బెల్టు షాపులు ఏర్పాటు చేసి నిరుపేదలను, నిరుద్యోగులను మద్యానికి బానిస చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 55ఏళ్లు పరిపాలించి ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కార్యకర్తలను కోరారు. రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లిని బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి రాజు, జంగ శ్రీనివాస్‌రెడ్డి, కాల్వ రాధాకృష్ణారెడ్డి, చంద్రమౌళి, ములుకోజు వెంకటేశ్వర్లు, జంగ రాజయ్య పాల్గొన్నారు.

# రాజుకుంటున్న రాజకీయ వేఢీ

## దూకుడు పెంచిన తుమ్మల.. ప్రతి వ్యూహాల్లో పువ్వాడ
## రసకందాయంగా ఖమ్మం నియోజకవర్గ రాజకీయం



ఖమ్మం, అక్టోబరు 20 : ఖమ్మం గుమ్మంలో రాజకీయ వేడి రాజుకుంటోంది. కాంగ్రెస్ అభ్యర్థిగా ఖమ్మం బరిలో దిగబోతున్న మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన ప్రచార దూకుడును పెంచారు. తొలుత పాలేరులో పోటీ చేయాలనుకున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశంతో ఆయన ఖమ్మం బరిలో దిగుతున్నారన్నది ఇప్పటికే స్పష్టమైంది. రెండో జాబితాలో అధికారికంగా పేరు ప్రకటించడమే తరువాయి కాగా.. తుమ్మల మాత్రం నగరంలో విస్తృతంగా పర్యటిస్తూ అన్ని రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ మద్దతు కూడగట్టుకుంటున్నారు. మరో వైపు బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన వ్యూహాలకు పదునుపెడుతున్నారు. గత నెలలోనే ఆయన అభ్యర్థిత్వం ఖరారు కావడంతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే అన్ని రంగాల ప్రముఖులను కలిసిన మంత్రి.. ఆత్మీయ సమావేశాలతో జనంలోకి వెళుతున్నారు. ఈ క్రమంలో మంత్రి కేటీఆర్ కూడా షెడ్యూల్ కంటే ముందే ఖమ్మం వచ్చి సుమారు రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే మొన్నటి వరకు పువ్వాడకు ప్రత్యర్థి ఎవరన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా.. అనుహ్యంగా మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపికచేయడం, స్వయంగా రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తుమ్మలతో మాట్లాడటంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారింది.

**పాత ప్రత్యర్థుల కొత్త పోటీ..**

2009లో టీడీపీ తరపున ఖమ్మం ఎమ్మెల్యేగా విజయడం సాధించిన తుమ్మల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషిచేశారు. 2014లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్నికవడం.. ఆ ఎన్నికల్లో తుమ్మల ఓటమిచెందడం, ఆ తర్వాత తుమ్మల టీఆర్ఎసలో చేరి మంత్రి అయ్యారు. ఆ క్రమంలో ఆయన ఖమ్మం కార్పొరేషన ఎన్నికల్లో టీఆర్ఎసను గెలిపించేందుకు ఖమ్మంపై ఫోకస్ పెట్టి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ సమయంలో పువ్వాడ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఖమ్మం మేయర్ టీఆర్ఎస్ కైవసం చేసుకోవడం, మారుతున్న రాజకీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని పువ్వాడ టీఆర్ఎసలో చేరారు. ఆ తర్వాత పరిణామాల్లో తుమ్మల పాలేరు ఉపఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి మంత్రిగా కొనసాగారు. కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల పాలేరునుంచి ఓటమిపాలవగా.. పువ్వాడ టీఆర్ఎస్ నుంచి ఖమ్మం ఎమ్మెల్యేగా గెలిచి కేసీఆర్ కేబినేట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తుమ్మల టీఆర్ఎస్ పాలేరు ఇన్‌చార్జ్‌గా కొనసాగగా.. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కూడా టీఆర్ఎసలో చేరడంతో తుమ్మల బీఆర్ఎసలో మౌనంగా ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ తన పాత ప్రత్యర్థి అయిన పువ్వాడ అజయ్‌పై పోటీకి దిగుతున్నారు.

**వ్యూహ, ప్రతివ్యూహాల్లో తుమ్మల, పువ్వాడ**

ఖమ్మంలో రాజకీయ వేడి రాజుకుంటున్న నేపథ్యంలో తుమ్మల, పువ్వాడ వ్యూహ, ప్రతివ్యూహాలతో ముందుకు పోతున్నారు. తుమ్మల గతంలోలా కాకుండా ఈసారి అనుచరులు, అనుయాయులతో పాటు స్వయంగా ప్రచారంలోకి దిగారు. సామాజిక సంఘాలు, ప్రముఖులను కలవడం తో పాటు.. ఇటు కాంగ్రెసలోని, అటు పాత టీడీపీ నేతలు, అను చరులను కలిసి పార్టీలోకి రప్పిస్తు న్నారు. బీఆర్ఎసలో ఉన్న మాజీ టీడీపీ నేతలకు, ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ కండవాలు కప్పుతున్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు కొందరు కార్పొరేటర్లు, మరికొందరు ప్రముఖులు బీఆర్ఎసకు గుడ్‌బై చెప్పి కాంగ్రెసలో చేరగా ఇప్పుడు రఘునాథపాలెం మండలంపై కూడాఫోకస్ పెట్టారు. గతంలో తనతో పాటు పనిచేసిన, అనుచరులుగా కొనసాగిన నేతలు, ప్రజాప్రతినిధులను తిరిగి తనగూటికి రప్పిస్తున్నారు. బీఆర్ఎసకు చెందిన రఘునాథపాలెం ఎంపీపీ భూక్యాగౌరీ కాంగ్రెసలో చేరారు. మరికొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు జోరుగా ప్రచారం సాగుతుంది. గతంలో తాను చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ఇటు కాంగ్రెస్ ఓటుబ్యాంకుతో పాటు బీఆర్ఎసలోని పాత ఓటుబ్యాంకును తనవైపు మళ్లించే ప్రయత్నాన్ని వేగవంతం చేశారు. ఎక్కడకు వెళు తున్నారో ఎవరికి వద్దకు వెళు తున్నారో ముందుగా వెల్లడించకుండానే.. నేతల ఇళ్లకు వెళ్లడం, పార్టీలోకి ఆహ్వానించడం చేస్తున్నారు. దీంతో ఖమ్మంలో ఏక్షణంలో ఎవరు పార్టీలు మారి కండవాలు కప్పుకొంటున్నారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు ఎవరూ వెళ్లకుండా ఉండేందుకు అడ్డుచక్రం వేస్తున్నారు. తాను నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. మంత్రి పువ్వాడ కూడా ఉదయం నుంచి రాత్రివరకు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నా రు. స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు, అసంతృప్తిగా ఉన్నవారిని పిలిచి బుజ్జగిస్తున్నారు. తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కూడా మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే ప్రత్యర్థి పార్టీ అయిన కాంగ్రెసలో అసంతృప్తిగా ఉన్న వారిని గుర్తించి వారిని తమవైపు తిప్పుకొని కండవాలు కప్పుతున్నారు. అయితే రాజకీ యంగా తుమ్మలకున్న అనుభవం, ప్రజల్లో తనుకున్న పట్టు నేపథ్యంలో మంత్రి పువ్వాడ పటిష్ఠ వ్యూహాలతో ముందుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఖమ్మం రాజకీయం మరింత వేడెక్కుతోంది.

# పండుగల సాయన్న
## విగ్రహానికి 20, వేల రూపాయలు ఆర్థిక సాయం
### సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి



చేవెళ్ల ,అక్టోబర్ 21 (ప్రజాపాలన):: దళిత బహుజనులు ఏకం కావాలని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో ముదిరాజ్ లు ఏర్పాటు చేస్తున్న పండుగసాయన్న విగ్రహ ఏర్పాటుకు సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మాచన్ పల్లి రామస్వామి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తెలుగు ఆంజనేయులు కు 20,011 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత బహుజనలు అంత ఏకం కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు ఎర్రుపుల మల్లేష్, రాంచందర్, ముదిరాజ్ సంఘంనాయకులు రాజ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు యాదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



















## మేయర్ జక్కదంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ పౌరుడు మేయర్ జక్క వెంకట్ రెడ్డి సతీమణి క్రాంతి రెడ్డి వివాహ దినోత్సవ సందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పుణ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,కాలనీలా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి,రవీందర్ చారి,రాజ్ కుమార్ నాయక్,ప్రభాకర్ చారి,ఇబ్రహీం,శివరాజు,తిరుమలేష్ మరియు విహారిక కాలనీ,శ్రీ సాయి నగర్,సాయి హిల్స్,క్రాంతి కాలనీ వాసులు,పెద్దలు పాల్గొని మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గడప గడపకు పి ఎస్ ఆర్



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 21, ప్రజాపాలన : మంచిర్యాల మున్సిపాలిటీ 03వ వార్డులో గడప గడపకు పి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజల వద్దకు వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ హామీలు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సేవా కార్యక్రమాలను వివరిస్తూ, నవంబర్ 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మంజుల రవీందర్



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ దసరా పండుగ కానుకగా బట్టలు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విహారిక కాలనీ అధ్యక్షులు ఎస్ సుధాకర్ మరియు డివిజన్ వర్కింగ్ అధ్యక్షులు ఏవి రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దంతూరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలి

### ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 21, ప్రజాపాలన :విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో హైదరాబాద్ లో మాదిగ విశ్వరూప మహా సభ విజయవంతం కోసం ప్రతి జిల్లా లో రథయాత్ర ద్వార మాదిగ జాతిని చైతన్యం చేయడం కోసం ఈ రథయాత్ర ద్వార రావడం జరిగిందని అన్నారు. నవంబర్ 30 లోపు ఎస్ సి వర్గీకరణ విషయం తేల్చి సమస్య పరిష్కారానకి ఎవ్వరూ చొరువ తీసుకుంటారో వారికి మా మద్దతు ఉంటుందిమా సమస్య పట్టించుకోని వారిని మా ప్రజల్లో ఎండకడుతాం,కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపిమోడీ ప్రధాని అయినప్పటికీ నుండి ఎన్నో బిల్లులు పాస్ అయినవి, ఎస్ సి వర్గీకరణ బిల్లును బిజెపినవంబర్ లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో బుద్ది చెప్పుతాము,నవంబర్ మొదటి వారంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయి అప్పటి వరకు ఎస్ సి వర్గీకరణ బిల్లు పెట్టాలి, ఏ పార్టీ గెలిచిన మాదిగలకు న్యాయం జరగదు, ఒక్క వర్గీకరణ ద్వార మాత్రమే మాదిగలకి లాభం చేకూరుతుందని విశ్వరూప మహా సభకు ప్రతి ఇంటి నుండి అందరు స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ఇంఛార్జి గుండా థామస్ మాదిగ, పట్టణ ఇంచార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో వైయస్సార్ సీపీ జెండా ఎగరవేస్తాం: కల్పన గాయత్రి



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జెండాను ఎగరవేస్తామని పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ నుండి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దరఖాస్తు చేసుకున్న శుభతరుణంలో కల్పన గాయత్రి ఉప్పల్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్పన గాయత్రి అభిమానులను, స్థానిక పెద్దలను కార్యకర్తలకు రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని, వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఉప్పల్ నియోజకవర్గంలో ఎగరవేసే దిశలో కలిసికట్టుగా పనిచేయాలని ఐక్యంగా ఉంటూ వైఎస్ షర్మిల నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకెళ్లాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిగా మీకు సేవ చేయడానికి కంకణ బద్ధురాలులై వస్తున్న తనను ఆశీర్వదించాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలను ఆమె కోరారు. ప్రతి పోలింగ్ బూతుల్లో 15 మందిని నియమించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ప్రజల సమస్యల పట్ల పోరాటం చేస్తానని, అసెంబ్లీలో తన గొంతును వినిపిస్తానని, తన ధీమాను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ దే ,విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. రానున్న రోజుల్లో వైయస్ షర్మిలమ్మ కూడా తండ్రిని మించిన తనయురాలిగా మంచి నాయకురాలుగా పేరు తెచ్చుకుంటుందని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దనమ్మ, రాణి, సుగుణ, మరియమ్మ, ఎల్లమ్మ, పుష్ప వెంకట్, మనోహర్, రాజు, లక్ష్మణ్, వీరమ్మ, సుజాత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు,ఫోటోగ్రఫీ,వీడియో గ్రాఫీ, పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డుప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసిన సేవ, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో 3 నిమిషాలకు తగ్గకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రానికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ ఫోటోలనుఆన్లైన్ ద్వారా ఈనెల 23 లోపు సమర్పించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోటీలకు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

## మోసం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి: ఎన్నారైల విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఆస్ట్రేలియాలో నివసిస్తూ స్వదేశానికి వచ్చిన తమ వద్దకు పలుమార్లు వచ్చి పెట్టుబడులు పేర భారీ మొత్తంలో మోసం చేయడమే కాక ఇదేమిటి అని ప్రశ్నించిన తమను చంపేస్తామంటూ బెదిరిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఎన్నారైలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత ఎన్ఆర్ఐ లు పొట్లూరి ప్రకాష్, మరియా ఇగ్నాసియో లు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తాను 2020 సంవత్సరంలో నగరానికి వచ్చానని ఆ సమయంలో సయ్యద్ కాజా ద్వారా పరిచయమైన శ్రీనివాస్ గుంటుపల్లి అతని భార్య పద్మజ లు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి చేశారని అన్నారు. అమీన్పూర్ వద్ద 11 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పి ఆరు పర్యాయాలు తన వద్ద నుంచి ఐదు కోట్ల 85 లక్షల మేర వసూలు చేశారని ఆరోపించారు. సుమారు ఏడాది తరువాత తన పెట్టుబడుల విషయమై ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పారని అన్నారు. గత కొంతకాలంగా గట్టిగా నిలదీస్తుండడంతో చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు పూర్తి చేసి దేశం కాని దేశంలో జీవిస్తూ స్వదేశానికి వచ్చిన తమను కోట్లలో మోసం చేయడమే కాక హత మారుస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికే ఈ విషయమై తాము నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేశారని చెప్పారు. భారీ మొత్తంలో నేరాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ బూతు అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల సమావేశం



మేడిపల్లి, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ ఉప్పల్ అసెంబ్లీ బూతు అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల సమావేశం రామంతాపూర్ డివిజన్లోని లింగారెడ్డి గార్డెన్స్ లో బిజెపి ఉప్పల అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షతనలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక మాజీ ఆరోగ్య శాఖ మంత్రి, మేడ్చల్ మల్కాజిగిరి (అర్బన్ %డ% రూరల్) జిల్లా ఎన్నికల ఇంచార్జ్ సుధాకర్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఇంచార్జ్ గిరిమోయిన శ్రీనివాస్, బీజేపీ రాష్ట్రా ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి సుధాకర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు నాయకులందరూ మిగతా నాయకులందరూ సమిష్టిగా పనిచేసే ఉప్పల్లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తారని గట్టి విశ్వాసం ఉందని, తెలంగాణ సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణను చేస్తామన్న బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని మాత్రమే బంగారం చేసుకున్నారు కానీ తెలంగాణను బంగారం చేయలేదని, అంతేకాక తెలంగాణలో వారి కుటుంబ పాలనే కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని దానికంటే ముందు నేను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి ఉప్పల్లో జరిగిందని, డబల్ బెడ్ రూములు కట్టించడం, చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణం, మంచినీటి రిజర్వాయర్లు, అనేక సామాజిక భవనాల నిర్మాణం నా ఆయంలోనే అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంపాల పద్మా రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్ , కార్పొరేటర్లు బండారు శ్రీవాణీ వెంకట్రావు, కక్కిరేణి చేతన హరీష్, నాయకులు గొరిగే కృష్ణ, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఏసురి యాదగిరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సతీష్ రాయనవేన...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సతీష్ రాయనవేన ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర అధ్యక్షుడు బత్తిన సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాలను అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సతీష్ తెలియజేశారు.

## ఫార్మసి కౌన్సిల్ ఎన్నికల్లో అనుబంధ సంఘాల జె ఎ సి ప్యానెల్ ను గెలిపించండి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మసిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న తెలంగాణ ఫార్మసిస్టు అనుబంధ సంఘాల జె ఎ సి ప్యానెల్ ను ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలని ఫార్మసిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్యానెల్ సభ్యులు వాకిట అశోక్ కుమార్, కొలిపాక బాల్ రాజ్, కె. శ్రీనివాస్, కురుమ శంకర్ రాంబాబు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం నుండి ఫార్మసిస్టులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించింది ఒక్క జె ఎ సి మాత్రమేనని,జె ఎ సి తరపున పోటీ చేస్తున్న ఆరుగురు సభ్యుల ప్యానెల్ గెలిపించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మసిస్టులను కోరారు. నవంబర్ 6 న ఎన్నికల బ్యాలెట్ పేపర్ లు అందరికి ఇంటికే అందుతాయని, తిరిగి వాటిని నవంబర్ 9 లోపు రాష్ట్ర కార్యాలయానికి పంపాలని, నవంబర్ 11 న విజేతలను ప్రకటిస్తారన్నారు. జె ఎ సి సభ్యులను గెలిపిస్తే ఫార్మసి యాక్ట్ కోసం పోరాటం చేస్తామని తెలిపారు.

## పామెన బీమ్ భరత్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



చేవెళ్ల, అక్టోబర్ 21(ప్రజాపాలన):చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన శుభసందర్భంగా కాంగ్రెస్ కార్యర్తల్లో నూతన ఉత్సాహంతోఅభిమానులు,అనుచరులు,పార్టీ శ్రేణులు శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు. మోహినబాద్ మండలం కనకమామిడి,అప్పారెడ్డిగూడ కు చెందిన పలువురు పామేన భీం భరత్ ను శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యేగా భరతన్నను భారీ మెజార్టీతో గెలిపించి, చేవెళ్లలో బంగారు భవితకు బాటలు వేసే విధంగా కృషి చేస్తామని,అన్నారు. అనంతరం ఆయనకు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పామెన బీమ్ భరత్ మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలూ ఎమ్మెల్యేగా గెలిపించాలని, చేవెళ్ల అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసి చేవెళ్ల రూపురేఖలు మార్చుతానని భీం భరత్ హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రాల దేవేందర్,ఎర్ర జీవన్,తొంట శ్రవణ్,గుర్రాల మహేందర్,గుర్రాల రాజేందర్,రంజిత్ గౌడ్,రాహుల్,పామేనా మల్లేష్ తదితరులున్నారు.

## ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)

జరుపుకునే కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రాధాన్యత లేదని తెలిపింది. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకారం, పాఠశాలలో బహుళ ప్రయోజన స్పోర్ట్స్ కాంప్లెక్స్కు శంకుస్థాపన చేస్తారు. విశిష్ట పూర్వ విద్యార్థులు, అత్యుత్తమ సాధకులకు వార్షిక అవార్డులను అందజేస్తారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు.సింధియా స్కూల్ 1897లో అప్పటి గ్వాలియర్ రాచరిక రాష్ట్రంచే స్థాపించబడింది. ఇది చారిత్రాత్మక గ్వాలియర్ కోటపై ఉంది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సింధియా రాజకుటుంబానికి చెందిన వారసుడు. మధ్యప్రదేశ్కు చెందిన ప్రముఖ నాయకుడు. ఇదిలావుంటే నవంబర్ 17న మధ్యప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.గత రెండు లోక్సభ ఎన్నికల మాదిరిగానే, మధ్యప్రదేశ్ ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో తమకు నేరుగా మద్దతు ఇస్తారని, డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి రాసిన లేఖలో, మధ్యప్రదేశ్తో తనకు ఎప్పుడూ ప్రత్యేక అనుబంధం ఉందని, అందుకే 2014, 2019 లోక్సభ ఎన్నికల్లో బీజేపీని అపూర్వమైన విజయాలకు దారితీస్తున్న సమయంలో ప్రజలు తనపై అపరిమితమైన ప్రేమను కురిపించారని మోదీ అన్నారు .

## రాగూర్ విద్యాసంస్థలో ఘనంగా బతకమ్మ సంబరాలు..



వైరా, అక్టోబర్ 21 (ప్రజాపాలన న్యూస్): స్థానిక రాగూర్ విద్యా సంస్థలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా పూజలు నిర్వహించి బతకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మేడా ప్రసాద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సంసృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రత్యేకంగా అన్ని వర్గాల ప్రజలు ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అందరికీ బతకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు కొణతం ఉమా శంకర్,ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్, జెవివి నాయకుడు రామకృష్ణ,ప్రిన్సిపల్ కృష్ణారావు, పీవో లింగారావు, నాగలక్ష్మి,చైతన్య,సంధ్య, ధనమ్మ, హుస్సేన్ బీ,శిరీష, షీ టీమ్ కానిస్టేబుల్ బాల్యా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి**
**మున్సిపల్ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం లో మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం అభివృద్ధి మంచిరెడ్డి కిషన్ రెడ్డి కే సాధ్యం అని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో బి ఆర్ ఎస్ పార్టీని గెలిపిస్తాం,అదేవిదంగా ఎన్నికలు రాగానే ఎక్కడ లేని మాటలు మాట్లాడుతూ రెచ్చగొడుతున్న పార్టీలకు ఒకటే మాట చెప్తున్నా మీరు ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మె పరిస్థితి ఇక లేరు అని ఇబ్రహీంపట్నంనికి అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్న మా మంచిరెడ్డి గారినే శాసన సభ్యులుగా భారీ మెజారిటీ తో ముందుకు సాగుతాం అని అన్నారు, ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూత్ కమిటీ ఇంచార్జ్ లు వార్డు కౌన్సిలర్ లు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆదరణ వృద్ధాశ్రమం, ఆర్కే ఫౌండేషన్లను సందర్శించిన జడ్జ్ అరుణకుమారి



మధిర రూరల్ అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని వృద్ధుల కోసం ఆదరణ వృద్ధాశ్రమమును నిషి హారిని నిర్వహిస్తుందిఅదేవిధంగా ఆర్కే ఫౌండేషన్ ను మానసిక వికలాంగుల కోసం దోర్నాల రామకృష్ణ నిర్వహిస్తున్నాడు. ఆదరణ ఆర్కే ఫౌండేషన్ అందిస్తున్న సేవలను సత్తుపల్లి ఆరవ సీనియర్ జడ్జ్ పి అరుణకుమారి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఎటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకాలు నిషి హరిణి నీ, ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు దోర్నాల రామకృష్ణను అభినందించారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలి అంటే ఎంత ఓర్పు సహనం కావాలని ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ చేతనైనంత ఆర్థిక పరమైన చేయూతను అందించాలని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు, హ్యూమన్ రైట్స్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్, జిల్లా అడ్వైజర్ ఎం యశోద, లంకా ఫౌండేషన్ చైర్మన్ లంకా కొండయ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బీమా -ప్రతి ఇంటికి ధీమా

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్**



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి:సంక్షేమంలో ఏ రాష్ట్రం కూడా అందుకోలేనంత ఎత్తుకు ఎదిగిన తెలంగాణలో మరో సంచలన పథకానికి సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారు అన్ని. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అన్నారు రాష్ట్రంలో తెల్లకార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలో ఎల్ఐసీ ద్వారా రూ. 5 లక్షల రూపాయల జీవిత బీమా కల్పిస్తామని సీఎం కేసీఆర్ అభయమిచ్చారు. దాదాపు 93 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. తద్వారా పేదలకు ఎనలేని మేలు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ బలోపేతానికి దోహదపడతాం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కుదేలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ గారు తీసుకున్న నిర్ణయం పేదలకు సంక్షేమాన్ని అందించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ బలపడడానికి తోడ్పడుతుంది. దూరదృష్టి కలిగిన సీఎం కేసీఆర్ బహుముఖ ప్రయోజనాల గురించి ఆలోచిస్తారని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలన్న ఆలోచన సీఎం కేసీఆర్ గారి మానవత్వాన్ని చాటిచెబుతోంది. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉంది అని హర్షం వెక్తం చేశారు.

## బండలేమూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుక అందజేసిన గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండల్ బండలేమూర్ గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వారికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఉన్న ప్రతి వీధి వీధి తిరుగుతూ ఆ వీధిలో ఎక్కడైనా అపరిశుభ్రంగా ఉన్న అప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుక ఇవ్వడం అనేది చాలా ఆనందాన్ని ఇచ్చిందని గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంతోషసత్యం, వార్డు నెంబర్ జనార్ధన్, జరుపుల రవి, మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, కో ఆప్షన్ నెంబర్ ముత్యాల ఐలయ్య, మాజీ వార్డు నెంబర్ జక్కలి సాలయ్య, మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ %ా%. మల్లేష్, వట్టి సోమయ్య, జక్కలి ముత్తయ్య, జాపాల శ్రీనివాస్, వట్టి సత్తయ్య, హనుమంతుల కృష్ణ, కెలోత్ కిషన్ నాయక్, జాపాల సత్యనారాయణ, పార్వతి చిన్న అంజయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించిన కలెక్టర్ భారతి హెూళీ



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి ఎఈఆర్ఓలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3369 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రాల్లో 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వాటికి సంబంధించి సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరిగింది అని పార్టీల వారికి కలెక్టర్ వివరించారు. ఈ సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుల పై సందేహాలు ఉన్నట్లయితే తెలియజేయవలసిందిగా కోరారు. ఫారం 6, 8 ద్వారా ఓటరు నమోదు, కరెక్షన్స్ చేసుకోవచ్చన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓలు, బిఆర్ఎస్, బీఎస్పీ,ఎంఐఎం, కాంగ్రెస్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీఎం రిటైర్డ్ కార్మికుల సొసైటీ డబ్బులు చెల్లించాలి

**కమిటీ ప్రతినిధులు వెంకటేష్,ప్రకాష్**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని సిర్పూర్ పేపర్ మిల్లులో గతంలో విధులు నిర్వహించిన రిటైర్, మరణించిన,.కుటుంబాలకు మిల్లు యాజమాన్యం వెంటనే వారికి రావలసిన డబ్బులను చెల్లించాలని ఎస్పీఎం సంక్షేమ సంప్రదింపుల కమిటీ ప్రతినిధులు వెంకటేష్, జాన్ ప్రకాష్ లు డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికులకు, రావలసిన బకాయిలను మిల్లులోని సొసైటీ విభాగం చెల్లించడం లేదని, తమకు రావలసిన డబ్బులను త్వరగా చెల్లించాలని శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార సంఘం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా 2014 లో యాజమాన్యం పెన్ డౌన్ పేరుతో కంపెనీని మూసి వేయడం జరిగిందని, తిరిగి ఆగస్టు 2018లో ప్రారంభించారని, కంపెనీలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. పాత యాజమాన్యం చేరువతో 1985 రిజిస్ట్రేషన్ నంబర్ 484 ఎస్పియం ఎంప్లాయిస్ క్రెడ్ ఇట్ సొసైటీని ప్రారంభించిందని తెలిపారు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల నుండి రికవరీ చేస్తుందని,కానీ సొసైటీ నుండి ఇవ్వాల్సిన డబ్బులను చెల్లించక కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సొసైటీ పై విచారణ జరిపించి తమకు రావలసిన బకాయి సొమ్మును త్వరగా చెల్లించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వేణు,నరహరి, సునీల్ సింగ్, స్వామి,శంకరయ్య, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చెల్లించాలి

**సిఐటియు,కెవిపిఎస్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న వాచ్ మెన్, కుక్కు, కామాటీ,లకు 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ లు శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజన్న కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్, దినకర్ లు మాట్లాడుతూ జిల్లాలో 2మోడల్ స్కూల్ లలో పని చేస్తున్న కార్మికులకు విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటినుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి బడ్జెట్ వచ్చినా కూడా ప్రత్యేక అధికారి నిర్లక్ష్యంతో కార్మికులకు సరైన సమయానికి వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన దసరా పండగకు కూడా వేతనాలు చెల్లించడం లేదని, అధికారులను నిలదీస్తే సాయంత్రం వరకు ఒక నెల వేతనం ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అక్కడ పనిచేస్తున్న ప్రత్యేక అధికారి పని తీరు మార్చుకోవాలని, కార్మికులను అదనంగా పనిచేయాలని ఒత్తిడి చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి, కార్మికులు రేఖ, సులోచన,గీత,లు పాల్గొన్నారు.

## పండుగల సాయన్న విగ్రహనికి విరాళం



చేవెళ్ల:(ప్రజాపాలన) :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో పండుగల సాయన్న విగ్రహానికి సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన పల్లి రామస్వామి 20,011/ ఇరవై వేల పదకొండు రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో చేవెళ్ల నియోజకవర్గం ప్రజాపాలన రిపోర్టార్ యాదయ్య.ప్రభాకర్. మల్లేష్.రామచందర్. రాజు. అంజయ్య పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం

**కమల్ రాజ్ గెలుపు కోసం ముమ్మరంగా**
**ప్రచారం చేస్తున్న లింగాల అభిజ్ఞ**



మధిర అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తన తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారంలో లింగాల కమల్ రాజు గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్న లింగాల కమల్ రాజు కూతురు ప్రచారంలోఈనెల నవంబర్ 30న జరగనున్న మధిర అసెంబ్లీ ఎన్నికల్లో మా నాన్నగారైన మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుని గెలిపించాలని కోరుతూ శనివారం ఆయన కుమార్తె అభిజ్ఞ మధిర పట్టణంలోని ఎనిమిదో వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లిలింగాల అభిజ్ఞ మాట్లాడుతూ నిరంతరం మధిర ప్రజలకు అందుబాటులో ఉండే లింగాల కమల్ రాజు కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారులి ఈ కార్యక్రమంలో 8వవార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, 19వ వార్డు కౌన్సిలర్ దిరావత్ మాధవి, 8వ వార్డు అధ్యక్షులు బొల్లిపల్లి కృష్ణ, టౌన్ సోషల్ మీడియా ఇంచార్జి. బొల్లిపల్లి హనుమంతురావు, రూరల్ సోషల్ మీడియా. ఇంచార్జి. గధసిరి కృష్ణ, ఆవల గోపి,ఓరుగంటి విజయ్, బొద్దుల పెద్ద మోషే, అదంకి రాంబాబు, యన్నంశెట్టి శివకుమారి, భూక్యా చంద్ర, యన్నంశెట్టి వెంకట్రావమ్మ, అద్దంకి వెంకయ్య బాబు,అరుద్ర కొండా పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర రూరల్ అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదాతలు శ వరలక్ష్మి డాక్టర్ ఆఫ్ గుర్రం శేషగిరి, నాగు బండి లక్ష్మీకాంతమ్మ, స్వర్గీయ దంపతులు కాలం రాములు భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కాలం వీరభద్రం వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## దేవి నవరాత్రి సందర్భంగా మాటూర్ మహానదానం



మధిర రూరల్ అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరు లోని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డా.కోట రాంబాబుమాటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబు హాజరైయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎగిటల కృష్ణారావు, వైస్ సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, కోలా శంకరరావు, మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్, మేదిశెట్టి వెంకటనారాయణ, సిద్ధి సాంబయ్య, కోలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ 4పై లీకులిచ్చిన 'సాహెూ' శ్రద్ధ!



గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ నటించిన 'కోయి...మిల్ గయా' 23 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రం థియేటర్లలో తిరిగి విడుదల కావడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. వారంతా నోస్టాల్జిక్ ట్రిప్‌లో ఉన్నారు. హృతిక్ తన తండ్రి రాకేష్ రోషన్‌తో కలిసి ఇంటర్వ్యూలలో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. అంతేకాదు గతంలో తండ్రి కొడుకులు ఇరువురు పలు సందర్భాల్లో క్రిష్ 4 గురించి ప్రస్తావించారు. ఇప్పుడు మరోసారి క్రిష్ 4 లాంచ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తికరంగా వేచి చూస్తున్నారు. అయితే తండ్రీకొడుకుల ద్వయం నుండి దీని గురించి పెద్దగా అప్‌డేట్ రాలేదు! అయితే క్రిష్ ఫ్రాంచైజీ అభిమానులకు ఇంతలోనే శుభవార్త అందింది. అందాల కథానాయిక శ్రద్ధా కపూర్ కొన్ని క్రిప్టిక్ సెల్ఫీలను షేర్ చేసింది. ఈ ఫోటోలు రిలీజ్ చేయడమేగాక.."జాదూ లాంటి ధూప్ కావాలి" అని రాసింది. శ్రద్ధా పోస్ట్‌పై హృతిక్ రోషన్ వెంటనే వ్యాఖ్యానించాడు. "అతడు వస్తున్నాడు.. అతడితో చెబుతాను" అని వ్యాఖ్యానించాడు. దీనికి శ్రద్ధా ఎంతో ఉద్వేగంతో స్పందిస్తూ "అసలు ??? ఎప్పుడు ఎక్కడ చెప్పాలో చెప్పు" అని అడిగాడు. అభిమానులందరూ ఈ ఇద్దరి నడుమా పరాచికం చూసిన తర్వాత తమ ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయారు. ఒక అభిమాని ఇలా ఊహించాడు. శ్రద్ధాకపూర్ క్యా బాత్ హై మామ్ !! క్రిష్ 4 లో నటిస్తున్నారా? అని అడిగారు. చాలా మంది నెటిజనులు శ్రద్ధా -హృతిక్ జంటగా కలిసి ఒక చిత్రంలో చూడాలనుకుంటున్నామని తెలిపారు. కొందరైతే క్రిష్ 4లోనే ఈ జంటను చూడాలని ఆసక్తిని కనబరిచారు. అసలు క్రిష్ 4లో శ్రద్ధా భాగమేనా అనేది ఊహించలేనిది. ఇప్పటివరకూ ఈ ఫ్రాంఛైజీతో శ్రద్ధాకు ఎలాంటి సంబంధం లేదు. ప్రియాంక చోప్రా, కంగన లాంటి మేటి కథానాయికలు క్రిష్ ఫ్రాంఛైజీలో నటించారు. ప్రస్తుతానికి హృతిక్ 'ఫైటర్'లో నటిస్తున్నాడు. ఇది జనవరి 2024లో విడుదల కానుంది. హృతిక్ ఇటీవలే తన పరివర్తన్ పోస్ట్‌తో అందరిలో స్ఫూర్తిని నింపాడు.

# 15 మిలియన్ వ్యూస్ తో "ఫ్యామిలీ స్టార్" గ్లింప్స్





యంగ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పరశురామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫ్యామిలీ స్టార్. ఈ చిత్రం టైటిల్ ను రివీల్ చేస్తూ, మేకర్స్ గ్లింప్స్ వీడియో ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ వీడియో కి ఆడియెన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ కూడా ఈ వీడియో 15 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ కో ట్రెండ్ అవుతోంది. గీతా గోవిందం చిత్రం తరువాత విజయ్, పరశురామ్ కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కావడంతో సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం లో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు.

# చరణ్ డైరెక్టర్స్ హీరో..ఈ మాస్ దర్శకుడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్



గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు దర్శకుడు శంకర్ తో ఓ భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా షూటింగ్ ఇంకా అలా కొనసాగుతూ ఉండగా ఈ చిత్రం కోసం ఎప్పటి నుంచో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే రామ్ చరణ్ తో వర్క్ చేసిన ప్రముఖ దర్శకులు అంతా కూడా తన డెడికేషన్ కోసం చాలాసార్లు ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి.మరి వారిలో దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కూడా ఉన్నారు. మరి లేటెస్ట్ గా అయితే టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శీను చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. బహుశా ఇది ఓల్డ్ స్టేట్మెంట్ కావచ్చు కానీ తను మాట్లాడుతూ రామ్ చరణ్ ఒక కంప్లీట్ డైరెక్టర్స్ హీరో అని డైరెక్టర్ బాబు నాకు ఇది కావాలి అంటే ఎందుకు ఏమిటి అని అడక్కుండా అది చేసి చూపిస్తాడు అని తెలిపారు. అలాగే వినయ విధేయ రామ కోసం నాకు ఇలా బాడీ ప్రిపేర్ చేసి కావాలి బాబు అని ఒకటి చూపిస్తే దానికి 5 నెలలు పడుతుంది అని అన్నాడు కానీ నేను లేదు బాబు షూట్ టైం కి కావాలి అని అంటే జస్ట్ నెలన్నర రెండు నెలల్లో చేసి చూపించాడు అని బోయపాటి తెలిపారు. దీనితో చరణ్ పై ఈ స్టేట్మెంట్ మంచి వైరల్ గా మారింది.

# కింగ్ నాగార్జునకు ఎంతమంది సిస్టర్స్?



లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా కింగ్ నాగార్జున టాలీవుడ్‌లో నటుడిగా, నిర్మాతగా, స్టూడియోస్ అధినేతగా కొనసాగుతున్నారు. ఇండస్ట్రీ నాలుగు పిల్లర్లలో ఒకరిగా నాగ్ పేరు తెచ్చుకున్నారు. తండ్రి అప్పజెప్పిన సువిశాలమైన వ్యాపార సామ్రాజ్యాన్ని విజయవంతంగా విస్తరించిన మేధావిగా నాగార్జునకు పేరుంది. అయితే ఆయనకు అక్కజెల్లెళ్లు ఎంతమంది? అంటే అభిమానులకు కూడా అంతగా తెలియదనే చెప్పాలి. నాగార్జునకు ముగ్గురు చెల్లెళ్లు ఒక సోదరుడు ఉన్నారు. అక్కినేని నాగేశ్వర రావు-అన్నపూర్ణ దంపతులకు అయిదుగురు సంతానం. వెంకట రత్నం, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, నాగ సరోజ. వీరిలో వెంకటరత్నం నిర్మాత వెంకట్ గా సుపరిచితం. అయితే నాగార్జున - నాగ సుశీల సినీ పరిశ్రమలో ఎక్కువ పేరు తెచ్చుకున్నారు కానీ మిగిలిన వారికి చెప్పుకోదగ్గ ఉనికి లేదు. అక్కినేని వెంకట్ నిర్మాతగా కొనసాగారు గనుక అయనకు కొంత గుర్తింపు ఉంది. నాగ సుశీల తనయుడు సుశాంత్ హీరోగా నటించిన పలు సినిమాల్ని నిర్మించారు. అలా ఆమె నిర్మాతగా సుపరిచితులు. అలాగే సుశీల సొంతంగా హైదరాబాద్ లో స్కూల్స్ ని నిర్వహిస్తున్నారు. అయితే మిగిలిన ఇద్దరు సోదరీమణులు ఏం చేస్తున్నారు? అంటే...కొన్నాళ్ల క్రితం ఒక సోదరి సత్యవతి మరణించారు. నటుడు సుమంత్, సుప్రియల తల్లి సత్యవతి. ఇటీవల సినీ రంగానికి దూరమైన నాగ సరోజ కూడా కన్నుమూసారు. ఈమె నాగార్జునకు మూడో పెద్ద చెల్లెలు. వెంకట్ - నాగ సుశీల సినిమా నిర్మాణంలో పాల్గొంటుండగా, సుప్రియ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. చాలా మంది కుటుంబ సభ్యులకు సినిమా పరిశ్రమలో పాత్రలు ఉన్నాయి, కానీ నాగ సరోజ మొదటి నుండి దూరంగా ఉన్నారు. నాగార్జున సినిమా ఈవెంట్లలో లేదా ఇతర వేడుకల్లో కూడా ఆమె కనిపించలేదు. ప్రముఖ సినీ కుటుంబంలో భాగమైనప్పటికీ నాగ సరోజ నిరాడంబరమైన సాదాసీదా జీవితాన్ని గడిపారు. ఈమధ్యనే సరోజ తన తండ్రి స్వర్గీయ నాగేశ్వర రావు గారి శత జయంతి సందర్భంగా అక్కినేని విగ్రహావిష్కరణ అన్నపూర్ణ స్టూడియోలో జరిగినప్పుడు ఆ సభలో సరోజ కనిపించినట్టుగా చెపుతున్నారు. ఇటీవల నాగ సరోజ అనారోగ్యంతో కన్నుమూశారు. నాగ్ కెరీర్ మ్యాటర్: నాగార్జున తదుపరి చిత్రం 'నా సామి రంగ' అధికారికంగా ప్రకటించారు. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహించనున్నారు. టీజర్ తో సినిమాని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. నాగార్జునను మాస్ పాత్రలో నటించనున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రాన్ని శ్రీనివాస చిట్టూరి తన శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రసన్న కుమార్ కథ -సంభాషణలు అందిస్తుండగా, అకాడమీ అవార్డు గెలుచుకున్న స్వరకర్త కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నా సామి రంగా 2024లో సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. మహేష్ బాబు గుంటూరు కారం కూడా వచ్చే ఏడాది జనవరిలో విడుదల కానున్న సంగతి తెలిసిందే.

# చందమామ గ్లామర్ షో కుర్రాళ్ల కోసమా?



చందమామ కాజల్ అగర్వాల్ వరుసగా సీనియర్ హీరోలతోనే ఎక్కువగా సినిమాలు చేస్తుంది. చిరంజీవి..బాలయ్య..కమల్ హాసన్..రజనీకాంత్ అంటూ 60 ప్లస్ హీరోల సరసన ఎక్కువగా కనిపిస్తుంది. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ కావడంతో కాజల్ మాత్రమే మేకర్స్ ఆప్షన్ కావడంతో ఆమెని ఎంపిక చేస్తున్నారు. ఓరకంగా కాజల్ లక్కీనే. ఫేడౌట్ అయిపోయిందనుకున్న భామ ఇలా సీనియర్లతో యమా బిజీగా ఉంది. కెరీర్ ఆరంభంలో మహేష్..ప్రభాస్..ఎన్టీఆర్ లాంటి హీరోలతో రొమాన్స్ చేసినా ఆ తర్వాత గ్రాఫ్ పడిపోవ డంతో వాళ్లతో నటించే అవకాశాలు రాలేదు. ఈ క్రమంలో పెళ్లి..పిల్లలు ఇలా జీవితంలో చాలా రకాల మార్పులొచ్చాయి. ఆ మార్పులకు తగ్గట్టే ఇప్పుడు సీనియర్లతో రొమాన్స్ చేస్తుంది. అయితే అమ్మడు నెట్టింట మాత్రం గ్లామర్ ట్రీట్ తగ్గలేదు. ఎప్పటికప్పుడు డిజైనర్ దుస్తుల్లో..అగ్గి రాజేసే అందాలతో ఆకట్టు కునే ప్రయత్నం నిరంతరం జరుగుతూనే ఉంది. అయితే ఇలా ఎలివేషన్లు ఇవ్వడం కేవలం ఇన్ స్టా ఆదాయం కోసం మాత్రమే అనుకుంటే పొరబడినట్లే అన్నది తాజా మాట. టైర్ -2 హీరోలతో ఛాన్సులు దక్కించుకోవడం కోసం అమ్మడిలా అప్పుడప్పుడు ఇన్ స్టాని హీటెక్కిస్తుందని అంటున్నారు. కొత్త కుర్రాళ్లతో అవకాశాలు రావాలన్నా ఫాలోయింగ్ ఉండాలి. అది ఇన్ స్టాతోనే సాధ్యం కాబట్టి వయసు తరగని వన్నెలా సమయం చిక్కినప్పుడల్లా ఇన్ స్టాలో చెక్కుకుంటుందని తెలుస్తోంది. ఇన్ స్టా ఆదాయం కంటే ఒక సినిమాకి సైన్ చేస్తే వచ్చే ఆదాయం మూడింతలు ఉంటుంది. అదే సినిమా హిట్ అయితే మరో రెండు..మూడు సినిమాలకు వరుస పెట్టి చేసే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఏ నటైనా తనని తాను మౌల్డ్ చేసుకోవడంలో తప్పేముంది. ప్రస్తుతం చందమామ ఆ పనిలోనే బిజీగా ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఇండియన్-2..సత్యభామతో పాటు హిందీలోనూ ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తుంది.

# డిసెంబర్ టోటల్ లాక్..థియేటర్లు కిటకిట!




దసరా ధమాకా దిగ్విజయంగా పూర్తయింది. 'భగవంత్ కేసరి'..'లియో'..'టైగర్ నాగేశ్వరావు' చిత్రాలతో ఈ దసరా షురూ అయింది. పండగ సీజన్..సెలవులు కాబట్టి ఈ మూడు సినిమాలకు ఎలా లేదన్నా కలెక్షన్ల విషయంలో ఢోకా లేదు. బాలయ్య సినిమా మిగతా రెండింటికంటే మంచి టాక్ దక్కించుకుంది. ఆ లెక్కన అసలైనా దసరా బాలయ్యదనే చెప్పాలి. తెలుగు రాష్ట్రాల పరంగా బాలయ్య దూకుడికి తిరిగుండదు. ఇంకా దసరా సందర్భంగా కొన్ని సినిమాలు రిలీజ్ కానున్నాయి. ఆ సంగతి పక్కనబెడితే తదుపరి వచ్చేది క్రిస్మస్ సీజన్. దీంతో డిసెంబర్ లోనూ భారీగానే సినిమాలు కనిపిస్తున్నాయి. నెల ఆరంభం నుంచి ముగింపు వరకూ ఏదో ఒక సినిమా రిలీజ్ రేసులో కనిపిస్తుంది. నాలుగు శుక్రవారాల్లో భారీ ఎత్తున రిలీజ్ అవుతున్నాయి. టాలీవుడ్ తో పాటుకోలీవుడ్..బాలీవుడ్ అన్ని భాషల్లోనూ పెద్ద ఎత్తున రిలీజ్ లు జరుగుతున్నాయి. డిసెంబర్ 1న 'యానిమల్' రిలీజ్ అవుతుంది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తోన్న సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అవుతుంది. ఇక డిసెంబర్ 7న నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న 'హాయ్ నాన్న' రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొచ్చాయి. డిసెంబర్ 8న నితిన్ 'ఎక్స్ ట్రా' రిలీజ్ అవుతుంది. అదే రోజున వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలంటైన్'..'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. ఆ మరుసటి రోజున 'రౌడీబోయ్స్' ఫేం అశిష్ నటిస్తున్న 'సెల్ఫిష్' రిలీజ్ అవుతుంది. అలాగే డిసెంబర్ 15న ధనుష్ నటిస్తోన్న -కెప్టెన్ మిల్లర్- రిలీజ్ అవుతుంది. ఇక 'సలార్' అదే నెల 22న రిలీజ్ అవుతుంది. అదే రోజున షారుక్ ఖాన్ కూడా డంకీతో బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరి మధ్య బాక్సాఫీస్ వద్ద పెద్ద యుద్ధమే జరుగు తుందని అంచనాలున్నాయి. ఇవన్నీ భారీ అంచనాల మధ్య వస్తున్న సినిమాలు. కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ పూర్తిచేసుకుని ప్రేక్షకుల తుది తీర్పుకోసం వస్తున్న చిత్రాలు. ఇంకా చాలా సినిమాలు ఆ నెలలోనే రిలీజ్ అవుతున్నాయి. డిసెంబర్ మిస్ అయితే మళ్లీ రిలీజ్ కి రెండు..నెలలు ఆగక తప్పదు. ఎందుకంటే సంక్రాంతి అగ్ర హీరోల సినిమాలన్నీ క్యూలో ఉన్నాయి. థియేటర్లన్నీ వాటికే కేటాయిస్తారు కాబట్టి డిసెంబర్లో చాలా సినిమాలు వచ్చేస్తాయి. దీంతో ఆనెలంతా థియేటర్లన్నీ కోలాహలంగా మారుతాయి.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989